వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు


బుధవారం 12, జులై, 2023 16 పేజీలు




## జాకారం మినీ గురుకులం తనిఖీ చేసిన పీఓ



16లో.. ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్



2 లో..

## జల కళను సంతరించుకున్న కాళేశ్వరం

ప్రభాతవార్త, భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరంలోని బ్యారేజ్‌లు జలకళను సంతరించుకున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. తీరం పుష్కర ఘాట్‌ల వద్ద 7.32మీటర్ల ఎత్తులో ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు మేడిగడ్డ వైపు పరుగులెడుతున్నాయి. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కు వరద తాకిడి పెరిగింది. దీంతో అధికారులు 12గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 39,560 కాగా ఔట్ ఫ్లో 39,560 క్యూసెక్కులుగా నమోదైంది.

వరంగల్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్‌స్పెక్టర్లు, 17 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు

# బదిలీ

వివరాలు 2 లో..



వరంగల్ క్రైం, ప్రభాతవార్త:
వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు ఇన్‌స్పెక్టర్‌లు ,17 మంది సబ్ ఇన్‌స్పెక్టర్‌లు బదిలీలు అయ్యారు. ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. నలుగురు ఇన్‌స్పెక్టర్లు అయిన.. జె. వెంకట రత్నం విఆర్ నుండి పరకాలకు, ఎ. కిషన్ పరకాల నుండి వి.ఆర్‌కు, కె. రామకృష్ణ కాజీపేట్ ట్రాఫిక్ నుండి గీసుకొండకు , ఎస్ రాజు గీసుకొండ నుండి వి.ఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఈ కార్యాలయం పేరుకేనా!



### బోర్డు పెట్టారు..మూసి ఉంచుతున్నారు

### ఆర్అండ్‌బి కార్యాలయ పరిస్థితి



16 లో..

గూడూరు, ప్రభాతవార్త: గూడూరులో ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయం పేరుకేనా.. అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కూడా రోజుల తరబడిగా తాళం వేసి ఉంటున్న తీరు పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పాత తాలూకా కేంద్రంగా ఉన్న గూడూరును రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత సబ్ డివిజన్ కేంద్రంగా చేస్తూ పలు శాఖలకు చెందిన సబ్‌డివిజన్ కార్యాలయాలను

## రైతుల సమస్యలు విద్యుత్ అధికారులకు పట్టవా?



8 లో..

విద్యుత్ అధికారులపై ఎంపిపి ఆగ్రహం

మల్హార్‌రావు, ప్రభాతవార్త : మండలంలోని రైతులు, ప్రజల సమస్యలు విద్యుత్ శాఖ అధికారులకు పట్టవా..అంటూ విద్యుత్ అధికారులపై ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మల్హార్‌రావు అధ్యక్షతన ఎంపిడిఓ నరసింహామూర్తి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.

## ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు రైతుబంధు అందాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త
జిల్లాలోని ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతుబంధు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.



16లో..

## వల్మిడి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



16లో..

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

పాలకుర్తి, జూలై 11 ప్రభాతవార్త : వల్మిడి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వల్మిడి రామాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పరిశీలించారు.

## జల కళను సంతరించుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

లక్ష్మీ బ్యారేజ్ పూర్తి స్థాయి సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా ప్రస్తుతం 12.778 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. మరో వైపు కన్నెపల్లి లక్ష్మీ పంపు హౌస్‌లో ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. వారం రోజులుగా ఏడు మోటార్లతో గ్రావిటీ కాల్వలోకి ఎత్తిపోస్తుండగా గ్రావిటి కాల్వ ద్వారా అన్నారం సరస్వతి బ్యారేజీలో ఐదు టీఎంసీల నీటిని తరలించారు. అటు అన్నారం సరస్వతి బ్యారేజ్‌లోని గేట్లన్నీ మూసి ఉంచారు. బ్యారేజ్ సామర్థ్యం 10.87 టీఎంసీలుండగా ప్రస్తుతం 8.02 టీఎంసీల నీరు నిల్వ ఉంది.









## కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ...

**ఆ పార్టీకి రైతులే తగిన బుద్ధి చెబుతారు**

**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను రైతులు ప్రజలు తీవ్రంగా ఖండించాలి**

**నేడు అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహనం**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్**



**ఐనవోలు,ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలతో మోసం చేస్తూ అధికారంలోకి రావాలన్న ఆలోచనతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తీ వ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలసి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అందిస్తున్న 24గంటల ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం అలోచించని కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు అందుతున్న సంక్షేమ ఫలాలను అధికారంలోకి వస్తే అందకుండా చేస్తామంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాడు తెలంగాణ ఉద్యమంపై తుపాకీ ఎక్కి పెట్టిన రేవంత్‌రెడ్డి నేడు పచ్చబడ్డ తెలంగాణను చూసి విషం చిమ్ముతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైశాచికత్వంతో తెలంగాణ సమాజంపై పగబట్టినట్టు వివక్షచూపుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో రైతులే కరెంట్ షాక్ ఇస్తారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అమలు అవుతున్న సంక్షేమ ఫలాలను వద్దంటున్నారు. కావున రాష్ట్ర రైతులు ప్రజలు అలోచన చేయాలన్నారు. ఖాబర్దార్ రేవంత్‌రెడ్డి రాష్ట్ర రైతాంగానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నేడు ఎల్లుండి అన్ని మండల నియోజకవర్గ కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కపల్లి చందర్‌రావు, నియోజవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల రైతు బందు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, మల్లన్న ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ, మండల నాయకులు మరుపట్ల నరేష్, తాండ్ర కోమలత, అబ్బాస్‌అలీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

**కాటారం, జూలై 11, ప్రభాతవార్త**

మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు స్వామి, వంశీ, సాయి, సంతోష్‌లు బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాకేష్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నర్సంపేట డిపోలో పదోన్నతి పొందిన 8మంది కొత్త ఏడీసీలు

**నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త**

ఏడీసీగా పదోన్నతి పొంది వరంగల్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 8మంది అడీషనల్ డిపో క్లర్కులు నేడు ఆర్టీసి నర్సంపేట డిపోలో బాధ్యతలు చేపట్టనున్నారు. వరంగల్ రీజియన్‌లోనున్న తొమ్మిది డిపోల నుండి పెద్ద ఎత్తున సీనియర్ డ్రైవర్, కండక్టర్లకు పదోన్నతి కల్పిస్తూ ఇటీవల వరంగల్ రీజనల్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు.



## వరంగల్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్‌స్పెక్టర్లు, 17 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు బదిలీ

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే సబ్ ఇన్‌స్పెక్టర్లు డి. విజయ్ కుమార్ హసన్‌పర్తి నుండి రాయపర్తికి, బి రాజు రాయపర్తి నుండి మడికొండకు, డి రాజు టాస్క్ ఫోర్స్ నుండి వి.ఆర్‌కు, బి.శ్రవణ్ కుమార్ స్టేషన్ ఘన్‌పూర్ నుండి కొడకండ్లకు, ఎల్.కొమురెల్లి కొడకండ్ల నుండి ఇంతేజార్ గంజ్‌కు, వి. నవీన్ కుమార్ దుగ్గొండి నుండి ఐనవోలుకు, జి. వెంకన్న ఐనవోలు నుండి ఇంతేజార్ గంజ్‌కు, ఈ.వీరభద్రరావు శాయంపేట నుండి పర్వతగిరికి, డి.దేవేందర్ పర్వతగిరి నుండి కమలాపుర్‌కు, ఈ.నర్సింహారావు మడికొండ నుండి టాస్క్‌ఫోర్స్‌కు, ఆర్. రణదీర్ అటాచ్డ్ కాజీపేట ట్రాఫిక్ నుండి వరంగల్ ట్రాఫిక్‌కు, ఆర్.రామారావు వరంగల్ ట్రాఫిక్ నుండి కాజీపేట ట్రాఫిక్‌కు, జె.నాగరాజు ఇంతేజార్ గంజ్‌కు నుండి ఘన్పూర్ స్టేషన్‌కు, వి.ఆర్ ఎటాచ్ టు మిల్స్ కాలనీ నుండి టాస్క్‌కు, కె.కిషోర్ వి.ఆర్ నుండి హసన్‌పర్తికి, వి.చరణ్ కుమార్ కమలాపుర్ నుండి వి.ఆర్‌కు, ఎండి.రవూఫ్ వి.ఆర్ నుండి ఎస్సై 2 పాలకుర్తికి బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## సిఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా

**రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్**

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత**



**కాటారం, జూలై 11, ప్రభాతవార్త**

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సెగ్గెం రామకృష్ణ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎం సహయనిధి కోసం సిఫారసు చేసుకోగా రూ.34వేలు మంజూరు కాగా మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కాటారం మండల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బండిసంజయ్ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ జన్మదిన వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని బిజెపి మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ ఆధ్వర్యంలో బిజెపి గ్రామీణ ప్రాంతం నుండి పట్టణం వరకు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ కోసం బండి సంజయ్ ఎంతో శ్రమించాడన్నారు. బండి సంజయ్ ఆధ్వర్యంలో పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, శక్తి కేంద్రం ఇంచార్జిలు పోతురాజు రాజు, వీరమల్ల మహేందర్, భూక్య లచ్చ్యా, మేడి సుధాకర్, చిర్ర కుమారస్వామి, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఇంజనీర్స్ డే వేడుకలు

**ప్రభాతవార్త-హన్మకొండ:**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ కార్పోరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్‌లో తెలంగాణ ఇంజనీర్ శ్రీ నవాబ్ ఆలీ నవాబు జంగ్ బహదుర్ 146వ జన్మదినోత్సవాన్ని తెలంగాణ ఇంజనీర్స్ డే మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థ సీఎండీ శ్రీ అన్నమనేని గోపాల్ రావు, డైరెక్టర్లు శ్రీ నవాబు ఆలీ నవాబు జంగ్ బహదూర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిజియంలు, జియంలు, ఉద్యోగులు పూలతో నివాళులు అర్పించారు. తదనంతరం సియండి శ్రీ అన్నమనేని గోపాల్ రావు మాట్లాడుతూ తెలంగాణ సమాజ వికాసానికి ఎనలేని కృషి చేసిన నవాబ్ జంగ్ ఆలీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచన సరళిని స్ఫూర్తిని తీసుకొని ప్రతి ఒక్క ఇంజనీర్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## ఒకరు మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు



**నల్లబెల్లి, జులై 11, ప్రభాతవార్త**

రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాధవశాత్తు ఢీకొని ఒ వ్యక్తి మృతిచెందడంతో పాటు ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని నందిగామ శివారు సబ్‌స్టేషన్ సమీపంలో గల మూల మలుపు వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం గీసుగొండ మండలం మొగిళిచర్ల గ్రామానికి చెందిన బండారి కిరణ్(37) అనే వ్యక్తి తన స్నేహితునితో కలిసి ద్విచక్ర వాహనంపై నల్లబెల్లి నుండి తన అత్తగారి ఇల్లు అయినా నందిగామ గ్రామానికి వెళుతున్న క్రమంలో నందిగామ గ్రామానికి చెందిన అక్కపాక అజయ్ అనే వ్యక్తితో పాటు అతని స్నేహితుడు బిక్షపతి ద్విచక్ర వాహనంపై నల్లబెల్లి మండల కేంద్రం వైపు వస్తుండగా నందిగామ గ్రామశివారు సబ్‌స్టేషన్ సమీపంలోని మూల మలుపు వద్ద ప్రమాదవశాత్తు ఈ రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకోవడంతో బండారి కిరణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని స్నేహితుడు అజయ్, బిక్షపతిలకు తీవ్ర గాయాలు కాగా సంఘటనను తెలుసుకున్న నల్లబెల్లి పోలీస్ సిబ్బంది ప్రమాదం జరిగిన చోటుకు చేరుకొని క్షతగాత్రులను పోలీస్ వాహనంలో వరంగల్ ఎంజిఎంకు తరళిస్తుండగా మార్గమధ్యలో 108 వాహనం రావడంతో పోలీస్ వాహనం నుండి క్షతగాత్రులను 108 వాహనంలోకి ఎక్కించి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరళించారు. మృతుని భార్య స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# త్వరలో నగర వ్యాప్తంగా కాలనీ పార్కుల అభివృద్ధి చేస్తాం

**-ప్రభుత్వ చీఫ్ విప్**

**ప్రభాతవార్త-హన్మకొండ:**

త్వరలో నగర వ్యాప్తంగా కాలనీ పార్కుల అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం దాస్యం వినయ్ భాస్కర్ హన్మకొండ బాలసముద్రం ప్రాంతంలోని కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన పలు పార్కులను సందర్శించి వాకర్స్ మరియు కాలనీ అభివృద్ధి కమటీల సభ్యులతో మాట్లాడి పార్క్‌ల అభివృద్ధి



కోసం చేపట్టావలసిన పనులు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి సూచన మేరకు పార్క్‌లలో త్వరలో కూడా మరియు మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో మౌళిక సదుపాయాల కల్పనకి కృషి చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పార్క్‌ల సంరక్షణ మరియు నిర్వహణలో వాకర్స్ మరియు కాలనీల అభివృద్ధి కమిటీలు పాలు పంచూకొని ఇతర ఏ విధమయిన సమస్యలు ఉన్న వాక్ అండ్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా తన దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కుడా అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీ ప్లేట్లతో నిరసన

**నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్న భోజనం ప్రారంభించాలని ఏబీఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఖాళీ ప్లేట్లతో నిరసన తెలిపారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పి నేటి వరకు ప్రభుత్వ జూనియర్



కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయకపోవడం ఉన్నత విద్య అభ్యసించారు. దానికి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయకపోవడం వలనల విద్యార్థులు ప్రస్తులు ఉండే పరిస్థితి నెలకొందని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఏదైతే హామి ఇచ్చారో హామీని నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, త్యాగరాజన్, వినయ్‌కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్, రమ్య, రవళి, సునీత, కావ్య, శ్రీప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై అంబేద్కర్‌కు వినతిపత్రం



**చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త**

ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వ వైఫల్యాలపై పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు న్యాయపరమైన డిమాండ్ల కోసం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్యకార్మికుల నిరవదిక సమ్మె మండలంలో కొనసాగుతుంది. ఇందులో భాగంగానే గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల జెఎసి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ చాలిచాలని వేతనాలతో పారిశుద్ధ్య కార్మికులు కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక కార్మికులను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు కంచె దూడయ్య, గర్నెపల్లి రాజు, రాజేంద్రప్రసాద్, సురేష్, యాకుబ్‌పాషా, రవి, వెంకటరెడ్డి, ప్రభాకర్, ఉపేందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రవేశాలు




**చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త**

రెగ్యూలర్‌గా చదువలేనివారు, చదువు మానేసి వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఉమారాణి అసిస్టెంట్ కోఆర్డినేటర్ బాలాజీరావు అన్నారు. చదువు మధ్యలో ఆపివేసి పదవ తరగతి పూర్తి చేయలేక పోయిన వారికి ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సెంటర్‌లో అడ్మిషన్లు కల్పిస్తున్నామని ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని హెచ్ఎం జన్నపురెడ్డి ఉమారాణి, ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ పిన్నింటి బాలాజీరావు కోరారు. ఆదివారం సెలవు దినాల్లో మాత్రమే క్లాసులు ఉంటాయని, ఏడాదిలో 30 రోజుల పాటు క్లాసులకు హాజరైతే చాలన్నారు. వార్షిక పరీక్షల్లో ఐదు ప్రశ్నపత్రాలు మాత్రమే ఉంటాయని, మనకు నచ్చిన, ఇష్టం ఉన్న సబ్జెక్టులే పరీక్ష రాయొచ్చని తెలిపారు. ప్రవేశాలకు ఆగస్టు 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆలస్య రుసుముతో ఆగస్టు 31 వరకు దరఖాస్తు ఉంటుందని పూర్తి వివరాలు 9866776286 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## వర్ధన్నపేట ఎస్సైకి తప్పిన పెను ప్రమాదం

**రాయపర్తి, జులై 11, ప్రభాతవార్త**



వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు పెను ప్రమాదం తప్పింది. కారు సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తుండగా ఆకేరు వాగులోకి దూసుకెళ్లిన కారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద శివారులో ఘటన చోటుచేసుకుంది. ఎయిర్ బ్యాగ్ ఓపెన్ కావడంతో ప్రాణాపాయం నుండి ఎస్సై బయట పడ్డారు. ఇంటి నుంచి డ్యూటీకి వస్తుండగా ప్రమాదం జరిగింది.

## బహుళఅంతస్తులపై కేసులు నమోదు చేయాలి

**వెంకటాపురం(నూగూరు), జూలై 11, ప్రభాతవార్తం**



మండల కేంద్రంలోని స్థానిక అర్‌అండ్‌బి అతిధినివాసం అవరణలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజేన్సీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళఅంతస్తులపై కేసులు నమోదు చేయలని ఇక్కడ వ్యాపారాలు, బహుళఅంతస్తుపై నిషేదం ఉన్నా ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు అని వారికి అధికారులు అండగా ఉంటు న్నారు అన్నారు అలాగే మండలంలో నడుస్తున్న ఇసుకరీచ్‌లు నిబంధ నలు పాటించడంలేదని ఇక్కడ రైజింగ్‌కంట్రాక్టర్‌లు వ్యవరిస్తున్న తీరుతో స్థానికులకు ఉపాధి కోల్పోతున్నారు అని అధికారపార్టీ అండదండలతో పెసా చట్టాన్ని నిర్వీర్యం చేసున్నారు అని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు ఈకార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు సోందె మల్లుదోర, మండల అద్యక్షుడు కృష్ణబాబు, కోర్సా రామచంద్రయ్య, మడకం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జేఏసి చైర్మన్ రత్నం రాజేందర్**

**వెంకటాపురం(నూగూరు), జూలై 11, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆరో రోజుకి చెరింది దీక్ష శిబిరాన్ని జిల్లా జెఎసి చైర్మన్ రత్నం రాజేందర్ మంగళవారం నాడు సందర్శించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేస్తుంటే పిలిచి చర్చలు జరపాల్సిన ప్రభుత్వం పోటి కార్మికులను పెట్టి సమ్మెను నీరుగార్చలని చూస్తుంది అని ఆప్రయాత్నాన్ని విరమించుకోవాలని లేకుంటే పోటి కార్మికులను అడ్డుకుంటాం అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల అకాంక్షలను నెరవెర్చడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను నెరవెర్చి బకాయిలు ఉన్నా వేతనాలు వెంటనే చెల్లించాలని అయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కట్ల నర్సింహా చారి, పంచాయతీ కార్మికులు రంజిత్, శ్రీనివాస్, బుచ్చిబాబు, సమ్మయ్య, నరేష్, అనూష, బాలరాజు, అంజనేయులు, తాటి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## గ్రంథాలయంతో మేధో శక్తిని పెంపొందించుకోవచ్చు

**దుగ్గొండి, జులై 11, ప్రభాతవార్త**



గ్రంథాలయంతో మేథో శక్తిని పెంపొందించుకోవచ్చని ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంపై జ్ఞానాన్ని పెంచుకోవచ్చున్నారు. ప్రతి రోజు గ్రంథాలయానికి వెళ్లి చదువుకోవాల న్నారు. ఉపాధ్యాయులు ఎం.ఎ. అజీజ్, వీరభద్రయ్య పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు వినతిని సమర్పించిన పంచాయతీ కార్మికులు

**కాటారం, జూలై 11, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారంకు ఆరవ రోజుకు చేరుకుంది. ఈనేపథ్యంలో కాటారం మండలంలోని పంచాయతీ కార్మికులు ప్రధాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ.. న్యాయపరంగా కోరుతున్న పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కారం చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో సలహదారులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్య, పంచాయతీ



కార్మికుల సంఘం కాటారం మండల అధ్యక్షుడు పప్పుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బోడ రాజయ్య, ప్రధాన కార్యదర్శి బోర్లకుంట రవి, కోశాధికారి ఆత్కూరి రవితో పాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## -ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు

**మల్హర్‌రావు, జూలై 11, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీ కార్మికుల జాక్ పిలుపు మేరకు ఆరవరోజు కొనసాగిస్తున్న సమ్మెకు ఎంపిపి చింతలపల్లి



మల్హర్‌రావు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలీ చాలనీ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. ఆరు రోజుల పాటు సమ్మె చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఎంపిటిసీ ఏనుగు నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులు హక్కుల కోసం పోరాడితే అరెస్టులా..

## -విలేకరుల ఎదుట గోడు వెల్లబోసుకున్న భూనిర్వాసితులు

**మల్హర్‌రావు, జూలై 11, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని టియస్ జెన్‌కో బ్లాక్-1 ఓసిపికి డేంజర్ జోన్ పరిధిలోని నివాస గృహల సేకరణకు జరుగుతున్న జాప్యం పట్ల నిర్వాసితుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న తమను కొయ్యూరు పోలీసులు అక్రమంగా తెల్లవారుజామున 3గంటలకు అరెస్ట్ చేసి నిర్బందించడం దారుణమని వార్డు సభ్యులు బండి స్వామి, నిర్వాసితులు బొబ్బిలి రాజు, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, ఎండి హజ్మత్ అలీ, సుంకరి రాణి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలో విలేకరుల ఎదుట వారు మాట్లాడుతూ..పిఎన్ నోటిఫికేషన్ జారీ చేసి ఏడు నెలలు గడుస్తున్నా తమ సమస్యలు పరిష్కారం చేయకుండా రెవెన్యూ, జెన్‌కో అధికారులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈవిషయాన్ని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాగా మంగళవారం తెల్లవారుజామున తమను కొయ్యూరు పోలీసులు అరెస్ట్ చేసి



12గంటల పాటు నిర్బంధించారని ఆరోపించారు. అరెస్టులతో బయటపడేది లేదని నిర్వాహకుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని తెలిపారు.

## ఐటిఐలో రెండవ దఫా దరఖాస్తులకు ఆహ్వానం

### -నేటి నుండి ఈనెల 31వరకు దరఖాస్తు గడువు
### -కాటారం ఐటిఐ ప్రిన్సిపాల్ భిక్షపతి వెల్లడి

**కాటారం, జూలై 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ, ప్రయివేటు ఐటిఐ కళశాలలో రెండవ దఫా దరఖాస్తులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులకు ఆహ్వానించడం జరుగుతుందని కాటారం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ భిక్షపతి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు నేటి నుండి ఈనెల 31వరకు ఆన్‌లైన్ ద్వారా సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు పేరు, తండ్రి, తల్లి పేరు, పుట్టిన తేదీ పదవ తరగతి సర్టిఫికెట్‌లో ఉన్న మాదిరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపాలన్నారు. సెల్ఫీ ఫోటోస్ ఆప్లై చేస్తే దరఖాస్తు తిరస్కరించడం జరుగుతుందని అన్నారు. కేవలం రిసెంట్ పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటోను మాత్రమే అప్లోడ్ చేయాలని అన్నారు. కావున ఇట్టి అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ భిక్షపతి కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాటారం, జూలై 11, ప్రభాతవార్త**

కాటారం 132కేవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కాటారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ప్రతి కళాశాల లైబ్రరీకి ఆటోమేషన్ అవసరం



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 11 ప్రభాతవార్త :**

స్థానిక వడ్డేపల్లిలో ఉన్న పింగళి ప్రభుత్వ మహిళ కళాశాల (స్వయం ప్రతిపత్తి) బ్రోచర్‌ను కేయూ వీసీ ఆచార్య రమేష్ ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాలలో లైబ్రరీ విభాగం, ఐక్యూ ఏసీ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయ వర్క్‌షాప్ బ్రోచర్‌ను కేయూ ఉపకులపతి ప్రొ.రమేష్ యూనివర్శిటీలో ఆవిష్కరించారు. కేయూ అనుబంధ కళాశాల అయిన పింగిలి మహిళా డిగ్రీ కళాశాల లైబ్రరీ ఆటో మేషన్‌పై ఈ వర్క్‌షాప్ నిర్వహించడం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. యూనివర్శిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలలో ఉన్న అన్ని లైబ్రరీలు ఆటోమేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ ఈ వర్క్‌షాపు కోహా లైబ్రరీ ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆగస్టు 4, 5 తేదీలలో జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్పూర్‌కు చెందిన హిమంత్‌కుమార్ అసిస్టెంట్ లైబ్రేరియన్ రిసోర్స్ పర్సన్‌గా రానున్నారని తెలిపారు. యూనివర్శిటీ డిగ్రీ కళాశాలలో ఉన్న లైబ్రరీలో ఉన్నటువంటి పుస్తకాలన్నింటిని ఆటోమేషన్ చేయడం కొరకు ఈ వర్క్‌షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా న్యాక్ అక్రిడికేషన్ సమయంలో ఈ లైబ్రరీ ఆటోమేషన్ మంచి గ్రేడ్ పొందడంలో ఉపయోగపడుతుందన్నారు. ఈ బ్రోచర్‌ను ఆవిష్కరించే కార్యక్రమంలో కేయూ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మెంబర్స్ డా.నాగేంద్రబాబు, ప్రొ.మల్లారెడ్డి, ప్రొ.మనోహర్, సుమతి, ఉమామహేశ్వరి, ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ అధినేత రచన రాజిరెడ్డి, యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ.శ్రీనివాసరావుతోపాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.




## పోలీంగ్ బూత్‌లను తనిఖీ చేసిన మంథని ఆర్డీఓ



**కాటారం, జూలై 11, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల 145, 146పోలీంగ్ బూత్‌లను మంగళవారం మంథని ఆర్డీఓ వీరబ్రహ్మ చారి తనిఖీ చేశారు. ఈసందర్భంగా బూత్ స్థాయి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమలో తహశీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి, నాయబ్ తాసీల్దార్ రామ్మోహన్, గిర్ధావర్ వెంకన్న, కాటారం బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు సంఘీభావం



**కాటారం, జూలై 11, ప్రభాతవార్త**

తమ డిమాండ్ల సాధన కోసం గత 6రోజులుగా నిరవధిక సమ్మె చేపడుతున్న పంచాయతీ కార్మికుల దీక్షకు మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సంఘీభావం తెలిపింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పంచాయతీ కార్మికులు కోరుతున్న న్యాయయపరమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి తక్షణమే న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారితో భవన నిర్మాణ కార్మిక సంఘం కాటారం మండల అధ్యక్షుడు పసుల మొగిలి, గౌరవ అధ్యక్షుడు గౌరోజు పెద్ద రామన్న, గోనె మహేష్, కటుకు రాజమల్లు, సదానందం, వెంకటస్వామి, మొండయ్య, ప్రభాకర్, లక్ష్మణ్, పంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ నాయకులు, పంచాయతీ కార్మికులు, మహిళా పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య కేంద్రానికి పూర్వ వైభవం తేవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూ లై 11 ప్రభాతవార్త :**



కేయూకి న్యాక్ ఏప్లస్ గ్రేడ్‌రావడంతో దూరవిద్యకేంద్రానికి పూర్వ వైభవం తేవాలని రిజిస్ట్రార్ ప్రొ.టి.శ్రీనివాసరావు ఉద్బోధించారు. ఈమేరకు దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం నేతుల డాక్టర్ సంఘాల ఎఫేమ్ రాజ్, డా.చాగంటి శ్రీనివాస్ నాయకపు ప్రవీణ్, డాక్టర్ గటిక కోటేశ్వర్లు రిజిస్ట్రార్ డైరెక్టర్ ప్రొ.టి.శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం నేతలు డాక్టర్ సంగాల ఎఫేమ్ రాజ్, చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ కేయూ దూరవిద్య కేంద్రానికి న్యాక్ ఏప్లస్ గ్రేడ్ రావడంపట్ల హర్షం వ్యక్తంచేశారు. రానున్న రోజుల్లో దూరవిద్య కేంద్రం వర్శిటీ ఉన్నతాధికారుల అనుమతితో నూతన కోర్సులు ప్రవేశపెట్టడంతో ఎస్‌డీఎల్‌సీఈ మరింత అభివృద్ధి పథంలోకి వస్తుంద న్నారు. ఈసందర్భంగా వైస్‌చాన్సలర్ టి.రమేష్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, న్యాక్ డైరెక్టర్ ఎస్ నరసింహాచారిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రతాప్, డాక్టర్ ఆకునూరి సుదయ్య, డా.తాటికాయల కుమార్, గోపి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త -హన్మకొండ:

పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులైన వ్యాసక్టమీ లేదా ట్యూబెక్టమీ ఆపరేషన్లు మాత్రమే కాకుండా తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన భాధ్యత ఆరోగ్య కార్యకర్తలపై ఉందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పేర్కొన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం పురష్కరించుకొని ప్రభుత్వ ప్రసూతి దవఖానా హనుమకొండ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా వివాహం చేసుకున్న దంపతులకు తమ యొక్క మొదటి కానుపును వాయిదా వేయుటకు, వైవాహిక జీవితాన్ని సుఖ సంతోషాలతో గడుపుటకు మరియు ఇక బిడ్డ ఉన్న దంపతులు మరియొక బిడ్డ ఎడం కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన,నిరోద్,నోటి మాత్రలు, అంతర ఇంజక్షన్,ఐయుడి వంటి వాటిని ప్రోత్సహించాలన్నారు.ప్రభుత్వ ప్రసూతి దవఖానా హనుమకొండ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ తమ యొక్క ఆసుపత్రిలో ప్రతిరోజు స్త్రీలకు డిపిఎల్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లను నిర్వహిస్తున్నట్లు, అంతేకాకుండా తమ వద్ద వచ్చే దంపతులకు, గర్భిణీ స్త్రీలకు ప్రసవానంతరము వాడుకునే తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతులను కౌన్సిలింగ్ ద్వారా వివరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తదుపరి ఒకే బిడ్డతో శాశ్వత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి,తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన అంతర ఇంజక్షన్ వేయించుకున్న వారిని,ఐయుడి వేయించుకున్న దంపతులను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసిన ముగ్గురు దంపతులకు 1000 రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదు



బహుమతి జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యాకూబ్ పాషా, ప్రసూతి ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సారంగం, ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ నీరంజనీదేవి, డాక్టర్ లక్ష్మినారాయణ, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్, హెచ్ఈఈఓ చంద్రశేఖర్, శ్రీనివాస్, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, సూపర్వైజర్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అధికారంలోకి రావడం కల్ల..

# అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరు

ప్రభాతవార్త-హన్మకొండ:

టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అధికారంలోకి రావడం కల్ల..అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరు అని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను,ప్రతి వ్యూహాలను కార్యకర్తలకు దిశా నిర్దేశం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 5వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 5వ డివిజన్ కొత్తూర్ జెండా కమ్యూనిటీ హాల్‌లో 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు పర్సంటేజీల మీద ఉన్న ఇంట్రస్ట్ అభివృద్ధిపై లేదు అన్నారు.అభివృద్ధిపై నిలదీస్తే వారిని భయభ్రంతులను చేసి వారిపై దాడులు చేయిస్తున్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథాకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ రోజు బిఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కింది.ఈ ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదని అన్నారు.కమీషన్లకు కక్కుర్తి పడుతూ అభివృద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు.మీరు ఒకసారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న తేడా అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోల వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమన్, డివిజన్



నాయకులు సతీష్, మోహన్, జి.సురేందర్, కే లచ్చన్న, తీలక్ , విజ్జం, అనిత, రాజేశ్వరి, స్వప్న, శివ, రేణుక, మానస, వరుణ్, వాఫి, వరుణ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ పి రామకృష్ణ, బొమ్మతి విక్రం, గుంటి స్వప్న, పులి రాజు, అలువాల కార్తీక్,బంక సంపత్ యాదవ్, మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కేతిరి దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన డిపిఓ

పర్వతగిరి, జులై 11, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ రికార్డ్స్ తనిఖీ చేసి నర్సరీలను డిపిఓ కల్పన సందర్శించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రఘు, వన సేవకులు రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పరకాల సెగ్మెంట్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరో?

### ఒకరు ఔట్... మరొకరు ఇన్!

### పరకాలలో చర్చనీయాంశమైన అంశం!

పరకాల- ప్రభాతవార్త:

ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ ఇచ్చేది లేదని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రకటించడంతో ఇక్కడ కలకలం రేగుతోంది. ఉమ్మడి వరంగల్‌లోని కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారనే అంశం ప్రజలలో చర్చనీయాంశంగా మారడం గమనార్హం. ఈ మేరకు కేసిఆర్ ప్రైవేటుగా నిర్వహించిన సర్వేలో ఆ నేతలను గుర్తించి, వచ్చే ఎన్నికలలో ఛాన్స్ ఇచ్చే అవకాశం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో ఆరె కుల సంఘం ఇటీవల నిర్వహించిన సదస్సులో పరకాల సెగ్మెంట్‌లో 20వేలకు పైగా ఓట్లు ఉన్నాయని తెల్చి చెప్పింది. ఆరె కులస్తుల పక్షాన సమస్యలను వివరించేందుకు ఒక నాయకుడు కూడా లేడని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా తెలంగాణ ఉద్యమ సమయం నుంచి పల్లె పల్లెకు తెలంగాణ నినాదాన్ని తీసుకెళ్లిన నాయకుడు నాగుర్ల వెంకటేశ్వరావు అని ఆరెకుల సంఘం నాయకులు తెలిపారు. కేసిఆర్ వెన్నంటి ఉండి క్రమశిక్షణ గల నాయకుడిగా ఎదిగి ప్రస్తుతం రైతు విమోచన చైర్మన్‌గా కొనసాగుతున్న వెంకటేశ్వర్‌రావుకు పరకాల నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని ఆరె కులస్తులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఆచితూచి అభ్యర్థిని ఖరారు చేసే యోచనలో




అదిష్టాన నేత ఉన్నట్లు ఆ పార్టీ వర్గీయుల నుంచి వినిపిస్తోంది. అయితే పరకాల సెగ్మెంట్ నుంచి మరొక నేత కూడా టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ నేత పథకాల ప్రాంతంలో పలు పనులకు శ్రీకారం చుట్టి ప్రజలకు అందించారనే ప్రచారం కూడా జరుగుతోంది. కాగా పరకాల సెగ్మెంట్ ముఖచిత్రం రాభోయే ఎన్నికల నాటికి ఎన్ని మలుపులు తిరగనుందో అని రాజకీయ విష్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.




## కూలిన సైడు కాల్వలు

### - ఏ ఇంటి ముందు ఆ ఇంటి బురదే!

### - ఇది 12వ వార్డు దృశ్యం

పరకాల, జులై 11, ప్రభాతవార్త



ఆ కౌన్సిలర్ వార్డులో ప్రధాన రహదారి వెంట ఉన్న సైడు కాల్వలు కూలిపోయాయి. గ్రామ పంచాయతీ వ్యవస్థ పుట్టిన నాడు నిర్మించిన ఆ సైడు కాల్వలు కాలక్రమేణ నిర్వాహణ లోపం మరమ్మత్తులు లేక కూలిపోయాయయి. అవి శిథిలమై దశాబ్ధ కాలమైనప్పటికి పురపాలక సంఘానికి పట్టింపేలేదని 12వ వార్డు కౌన్సిలర్ పరిధిలోని ప్రాంత నివాసులు ఆరోపిస్తున్నారు. ఈ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం. ఓట్ల సంబరం లేకున్నా కనీసం అభ్యర్థి అన్న జరుగుతుందని వారు ఆశపడి ఆవేదనని అణిచిపెట్టుకున్నారు. ఈ దశాబ్ధి కాలంలో అధికారంలో అధికార పార్టీ వర్గీయులే ఉండడం గమనార్హం. ఆ సైడు కాల్వలు పునర్ నిర్మించడం పునర్మించుకోవడంతో, ఏ ఇంటి మురికి నీరు ఆ ఇంటి ముందే నిలవకుండి పోతోంది దాంతో దుర్వాసన వెదజల్లుతూ, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. కనీసం ఆయా మురికి గుంతల్లో బురదను తొలిగించి బ్లీచింగ్ ఫౌడర్ చల్లడం లాంటి చర్యలు తీసుకోవడం గమనార్హమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదేనా పారిశుధ్ధ్యంపై శ్రద్ద అంటూ ప్రశ్నిస్తున్నారు.

## రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపన చెప్పాలి

### - ప్రభుత్వ చీఫ్‌విప్

ప్రభాతవార్త-హన్మకొండ:



రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వద్దు అని చేసిన వాఖ్యలను నిరసిస్తూ హనుమకొండలోని కాళోజి జంక్షన్ వద్ద ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిత తర్వాత 24గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న పథకాలను దేశవ్యాప్తంగా రైతులకు అందివ్వాలనే సంకల్పంతో ఆఫ్‌కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో మా నాయకుడు ముందుకెళ్తున్నారు. దేశ ప్రజలు, దేశవ్యాప్తంగా రైతులు అందరు సీఎం కేసిఆర్ వెంట వస్తున్నారు. రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, విత్తనాలు ఎరువులు అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న పథకాలను దేశవ్యాప్తంగా రైతులకు అందివ్వాలనే సంకల్పంతో ఆప్‌కి బార్ కిఆసన్ సర్కార్ అనే నినాదంతో మా నాయకుడు ముందుకెళ్లున్నారన్నారు. దేశ ప్రజలు, దేశవ్యాప్తంగా రైతులు అందరు సీఎం కేసిఆర్ వెంట వస్తున్నారు. రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌ను వద్దు అని చెప్పిన కాంగ్రెస్ మనుగడ ఉండదన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతంగానికి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణ పై వ్యాసరచన పోటీలు

రాయపర్తి, జులై 11, ప్రభాతవార్త

అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం,తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ జన్మదినం సందర్భంగా ఈ నెల 20న 8, 9, 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ప్లాస్టిక్ నివారణ పై రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ గోశాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వరరావు తెలిపారు.మంగళవారం మండలంలోని జింకురాం తండా గ్రామంలో శ్రీ బాలాజీ గోశా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మానవ జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించాలనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులతో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందిస్తామని అన్నారు.

# రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ



**-రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**నర్సంపేట, జూలై 11, ప్రభాతవార్త**

రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఖండిస్తూ శాసనసభ్యులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలిలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాగెల్లి వెంకటనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనలో భాగంగానే ఇలాంటి ప్రకటన చేశారని తెలంగాణ రైతన్నకి 24 గంటలు ఉచిత కరెంట్ విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడే ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుంది. దీన్ని తెలంగాణ రైతాంగం తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మినుముల రాజు, కౌన్సిలర్లు జుర రాజు, ఎండి పాషా, గందె రజిత, చంద్రమౌళి, గోళియా నాయక్, గ్రంథాలయా డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, ప్రభాకర్ రెడ్డి, యాదగిరి, సారంగం, శ్రీనివాస్, ఎస్కె ఇర్ఫాన్, రవి, సాలయ్య, కోటి, నాగిరెడ్డి, సతీష్, సుదర్శన్, రఘు, రవి, సాంబయ్య, మద్దెల సాంబయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె ఆగదు

**-మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ నాయక్**

**నెక్కొండ, జూలై 11, ప్రభాతవార్త**



మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ, మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ ఆవరణలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్యా నరేష్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరుకుంది. ఈ నిరవధిక సమ్మెలో మండల అధ్యక్షులు భూక్యా నరేష్ మాట్లాడుతూ కార్మికుల తమ హక్కుల కోసం పోరాడుతుంటే మమ్మల్ని కాదని వేరేవాళ్లను తీసుకుంటామని, పంచాయతీ కార్యదర్శులకు అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరికాదని మండిపడ్డారు. 6వ రోజు సమ్మెలో భాగంగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించడంతోపాటు పూలమాలలు వేసి సమస్యలు పరిష్కరించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇదునూరి సాయిలు, ప్రధాన కార్యదర్శి చేలకలపల్లి వీరస్వామి, సీనియర్ కారోబార్ గజ్జల శివరాజు, శ్రీనివాస్, భాష, గుగులోతు రవి, సతీష్, కృష్ణ, వెంకటేశ్వర్లు, బర్ల రాజు, మాదారు రాకేష్, సంతోష్, రాజు, భీమా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నల్లబెల్లి, జూలై 11, ప్రభాతవార్త**



పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు 24గంటల విద్యుత్ వ్యవసాయానికి అవసరం లేదని రైతాంగం పట్ల అనుచిత వాఖ్యలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేసిన టిఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ నాడు వ్యవసాయం దండుగ అని బషీర్‌బాద్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులపై కాల్పులు జరిపించి లాఠీ జులిపించిన తీరుగా నేడు అధికారంలోకి రాక ముందే అన్నదాతలపై తన అక్కసును తీర్చుకునే విధంగా అమెరికాలో వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలు అని అనుచిత వాఖ్యలు చేయడం అన్నదాతలను అవమానపర్చడమే అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అందరికి అన్నం పెట్టే అన్నదాతలను అవమానపర్చే విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి బేషరతుగా తెలంగాణ రైతంగానికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రైతులకు అండగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం బస్టాండు కూడలిలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన విద్యార్థి గర్జన కరపత్రాలు ఆవిష్కరణ

**నర్సంపేట, జూలై 11, ప్రభాతవార్త**



ఈ నెల 20న హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో జరిగే బహుజన రాజ్యాధికారం కోసం బహుజన విద్యార్థి గర్జన కరపత్రాలను నర్సంపేట పట్టణంలో డిఎస్పి పార్టీ నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిగ్రీ విద్యార్థులచే బహుజన విద్యార్థి గర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాకున్నా కూడా విద్యార్థుల పట్ల దేశవ్యాప్తంగా ఎవరూ చేయని అభివృద్ధి చేశారని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐపీఎస్ రాష్ట్ర పోలీస్ శాఖలో అడిషనల్ డీజీపీ స్థానంలో ఉన్న అడిషనల్ డీజీపీ స్థానాన్ని వదులుకొని బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో గురుకులాల సెక్రటరీగా పదవీ బాధ్యతలు తీసుకోవడం జరిగిందని గురుకులాల సెక్రటరి తీసుకున్న తొమ్మిదేళ్లలో ఆయన చేసిన విశిష్టమైన సేవల వల్ల మన రాష్ట్రంలో విద్యారంగం గర్వంగా చెప్పుకునే విధంగా తయారు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో సిత్లాభవాని వేడుకలు



**చెన్నారావుపేట, జూలై 11, ప్రభాతవార్త**

మండలంలోని పలు గిరిజన తండాల్లో సిత్లాభవాని పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయా తండాల్లో గిరిజనులు తమ ఆరాధ్యదైవమైన సీత్లాభవానిని వేడుకున్నారు. పాడిపంటలతో పిల్లా పాపలతో చల్లంగా ఉండాలని వారు భగవంతున్ని వేడుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా ఆయాతండాల్లో గిరిజనులు గొర్లదాటుడు నిర్వహించారు. సీత్లాభవానికి భోనాలతో తరలివచ్చి దూప దీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే జల్లి గ్రామతండాల్లో కుల పెద్దలు కొర్ర శ్రీను, బాదావత్ బాలు, పూజారి బాబు, రాజుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్, సంతోష్, శివ, సుమన్, శ్రీను, భద్రు, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా తండాల్లో కుల పెద్దల ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు.

# నర్సంపేట వార్త

## కలెక్టర్ ఆదేశాలతో దిగివచ్చిన రెవెన్యూ యంత్రాంగం



**నెక్కొండ, జూలై 11, ప్రభాతవార్త**

నెక్కొండలోని పేదలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూన్ 25న నెక్కొండలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 436 మరియు 32లలో గుడిసెలు వేసుకోవడం జరిగింది. ఈ నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తి చిల్లర ముఖాలతో తీసివేయించినాడు. పెట్రోల్ పోసి తగులు పెట్టించినాడు. ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పేదలకు పంచిన ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కలుసుకోవడం జరిగింది. 436 మరియు 32పై వాస్తవాలను పేపర్ రూపంలో చూపించడం జరిగింది. స్పందించిన కలెక్టర్ నెక్కొండ తాసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం నెక్కొండ ఆర్ఐ నరేందర్ సర్వేయర్ కుషల్ కుమార్ మరియు వీఆర్ఏలు ప్రభుత్వ భూములను సందర్శించి వివరాలు సేకరించారు. వచ్చే రోజుల్లో సర్వే చేపడుతామని సర్వేయర్ వేయడం జరిగింది. సర్వే చేసేంతవరకు ఈ భూమి నుండి జరిగేది లేదని పేదలు ప్రభుత్వ భూమిలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొక్కపాటి వెంకటేశ్వర్లు, రాధా హైమా, సంధ్య, సంతోషన, సరూప, రామక్క, ఎల్లమ్మ, పద్మ, ఎల్లయ్య, ఉప్పలయ్య సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి



**నెక్కొండ, జూలై 11, ప్రభాతవార్త**

రెడ్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సింగారపు యాకయ్య తమ్ముడు సింగారపు వెంకటేష్-రూప్సీ రాణి దంపతులను పిసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్ యాదవ్, లక్ష్మణ్, చెన్నకేశవులు, రావుల మహిపాల్ రెడ్డి, మాలోతు రవి, రావుల రాజు, భగవత్, వెంకట్రావు, మూల భద్రయ్య, బండి యాదగిరి, మొగిలి, బట్టు వెంకన్న, భూముల వెంకటాద్రి, నూకల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు

**నల్లబెల్లి, జూలై 11, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ ప్రత్యేక పరిశీలనపై అవగాహన సదస్సు ఎంపిడివో విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపిడి సాయిచరణ్ మాట్లాడుతూ మల వ్యర్థాల నిర్వాహణ తడిపొడి చెత్త, బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను సురక్షితంగా నిర్వహించడం ద్వారా వృదా నీటి నిర్వాహణ, పరిశుభ్రత అంశాలపై ఈ అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడి, ఆశా, వీవోలకు, మహిళా సమాఖ్య సభ్యులకు, అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, జాతీయ ఉపాధిహామి ఏపివో వెంకటనారాయణ, ఈజీఎస్ రాజు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, వీవోలు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం. 60 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి



**కనీస వేతనం రూ.19500లు ఇవ్వాలి**

**ప్రమాదంలో మరణిస్తే రూ. 10 లక్షలు ఇవ్వాలి**

**జేఏసీ మండల అధ్యక్షులు బైకాని బిక్షపతి**

**జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సురేశ్**

**వెంకటాపూర్, జూలై 11, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించమని పంచాయతీ సిబ్బంది పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులు జేఏసీగా ఏర్పడి వారి హక్కుల కోసం సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగానే వెంకటాపూర్ మండలంలోని పంచాయతీ సిబ్బంది మంగళవారం లక్ష్మీదేవిపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ మండల అధ్యక్షులు బైకాని బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సురేష్‌లు మాట్లాడుతూ జీవో నెం. 51 ని రద్దు చేసి కొత్త జీవో నెం. 60 ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 19500 లు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షలు ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆదివారం సెలవు ప్రకటించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది వెట్టిచాకిరికి గురవుతున్నారని తెలిపారు. కార్మికులు చేసిన సేవలకు జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తిపు వచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజయ్య, రవి, బీరెల్లి తిరుపతి, రాజయ్య, రామ నర్సయ్య, సుమారు 80 మంది గ్రామ పంచాయతీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రత్నం ప్రవీణ్ మద్ధతు తెలిపారు.

# పోడుసాగుదారులకు పట్టాలు ఇవ్వాలి



**వెంకటాపురం(నూగూరు), జూలై 11, ప్రభాతవార్త:** ండల కేంద్రంలోని స్థానిక సిపియం కార్యలయంలో మంగళవారం నాడు ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పోడు సాగుదారుల పట్టాల పంపిణీని చేయాలని ప్రభుత్వం పట్టాల పంపిణీ కొందరికే పంచి చేతులు దులుపుకుందని సాగులో ఉన్నా అందరికి అందేలా చూడాలన్నారు. అలాగే దేశంలో పరిపాలన సాగిస్తున్న పార్టీ మతోన్మాద పార్టీ అని ప్రజల అవసరాల అనుగుణంగా పనిచేయడంలో విఫలం అయింది అన్నారు వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఆపార్టీకి బుద్ధి చెబుతారన్నారు. అర్హులు అయిన వారికి గృహలక్ష్మీ పధకం అమలు చేయాలని, సీజనల్ వ్యాదులు ప్రభలే సమయం కావున గ్రామాల్లో వైద్యం అందేలా చూడలన్నారు ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, నాయకులు వంకా రాములు, గ్యానం వాసు, చారి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్‌ల ద్వారా ఎంపికైన విద్యార్థులు



**ఏటూర్‌నాగారం, జూలై 11, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో బాలుర ప్రవేశాలకు ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో ఖాళీగా ఉన్న విద్యార్థుల ప్రవేశాలకు మంగళవారం ఏటూర్‌నాగారం స్పోర్ట్స్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్‌ల ప్రక్రియ నిర్వహించారు. 152 ఖాళీలకు గాను 51 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినట్లు ఆర్‌సీవో ఏవి. రాజ్యలక్ష్మీ మంగళవారం తెలిపారు. ఇందులో ఏటూర్‌నాగారం, మహబూబాబాద్, మరిపెడ, రెడ్యాల, ములుగు, కాటారం, దామరవంచ 8 బాలుర కళాశాలలో ప్రవేశాల ద్వారా భర్తీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ టి. వెంకటేశ్వరరాజు, నారాయణ నాయక్, ముత్తయ్య, దాన్ సింగ్, రాజేందర్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.


## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**దుగ్గొండి, జులై 11, ప్రభాతవార్త** ఇటీవల మృతిచెందిన శ్రీరామోజు బ్రహ్మం కుటుంబానికి దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన పలువురు రూ. 21వేల ఆర్థిక సహాయం అందజేశారు. నాచినపల్లి గ్రామంలో బ్రహ్మం కుటుంబానికి అంద్రు రత్నాకర్‌రెడ్డి, నల్ల వెంకటరామ్‌రెడ్డి, కొంగర మల్లయ్య, పలువురు తెలుగు దేశం పార్టీలో పనిచేశారని, ఆయన సేవలు గుర్తు చేస్తూ విరాళాలు సేకరించి మృతిని కుటుంబానికి అందజేశారు.

## రైతులకు మేలైన విత్తనాలు అందించడమే లక్ష్యం

**మంగపేటలో వరి విత్తనాపై మొబైల్ ప్రచారం**



**మంగపేట జూలై11, ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్రంలో ప్రతీ ఒక్క రైతుకు మేలైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు మంగపేట పీఏసిఎస్ వైస్ చైర్మెన్ కాడబోయిన నరేందర్ అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలో వరంగల్ విత్తన అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో మొబైల్ ప్రాచారం నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర రైతాంగానికి మేలైన వరి విత్తన వంగడాలను అందించమే ధ్యేయంగా తెలంగాణా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ పని చేస్తుందని దీనిలో బాగంగా మండలంలోని రైతులకు విత్తన రథం ద్వారా తెలంగాణా సీడ్స్ వృద్ధి చేసే విత్తన వెరైటీలను ఆగ్రోస్, పీఏసిఎస్‌ల ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అందులో బాగంగా ఈరోజు మొబైల్ ప్రచారంలో బాగంగా మంగపేట పీఏసిఎస్ ఆవరణలో ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసిఎస్ వైస్ చైర్మెన్ కాడబోయిన నరేందర్, పీఏసీఎస్ సిఇఓ జగనా ్నథరావు, సిబ్బంది పి. రమేష్, కె. అబ్దుల్, తెలంగాణా విత్తన అభివృద్ధి సంస్థ సిబ్బంది. రైతులు పీ. నాగేశ్వర్‌రావు, బి. సతీష్, నరేందర్, బి. రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.




## సందబాబు ఆశయాలను కొనసాగించాలి

**లీడ్ ఫౌండేషన్ అధ్యక్షులు రవికుమార్**

**వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్దీన్**



వెంకటాపూర్, జూలై 11, ప్రభాతవార్త : ప్రముఖ సామాజిక వేత్త, రచయిత, సీనియర్ జర్నలిస్టు ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్ధిన్ అన్నారు. లీడ్ ఫౌండేష్ మరియు బెస్ట్ ఫ్రెండ్స్ కాసుల రవికుమార్ అధ్వర్యంలో సోమవారం వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో సుమారు రూ. 10 వేలు విలువచేసే నోటు బుక్స్, కంపాస్ బ్యాక్స్‌లు, గ్రంధాలయ పుస్తకాలు పాఠశాలకు స్వచ్ఛందంగా ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడు, రచయిత, జర్నలిస్టుగా సందబాబు చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షలు కాసుల రవి కుమార్ మాట్లాడుతూ మహిళల కోసం వితంతువు ఒంటరి మహిళలు, మాతా పితా వెల్ఫేర్ సొసైటీ స్థాపించి ఎందరికో ఆసరాగా నిలించారని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు మాట్లాడుతూ జర్నలిజంలో ఒక నూతన ఒరవడి తీసుకువచ్చి ఎన్నో సామాజిక కథనాలు రాశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ్, అడిచర్ల రాజయ్య, కొంపల్లి జమున, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కాగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యాలు అయిన విద్య వైద్యం ఆర్థికం వీటిని నిరుపేద కుటుంబానికి చేరవేయడానికి ఫౌండేషన్ సభ్యులు ప్రతి నెల తమకి తోచిన సహాయం అందిస్తున్నారని పులి దేవెందర్ తెలిపారు. కాసుల రవికుమార్ సమన్వయ కర్తగా పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ ఫౌండేషన్ సలహాదారులుగా పంతంగి భాస్కర్, మధు, రఘుపతి, సతీష్, రాకేష్, జనార్ధన్ చారి, అశోక్, రవి, సంతోష, స్వరూప, మహబూబి, సునీల దాతల సహకారంతో ఇలాంటి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## వేతనాలు చెల్లించే వరకు సమ్మె కొనసాగిస్తాం

**మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్**

**రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్**



**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ముందు వంట కార్మికులు నిరవధిక సమ్మెను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ 2022 ఫిబ్రవరిలో వేతనాలు రూ. 3 వేతనాలు పెంచుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటించి, ఫిబ్రవరి 2023 లో జీతం పెంచుతున్నట్లు జీవో నెం.8 జారీ చేసి ఐదు నెలలు గడిచిన ఇంతవరకు పెంచిన జీతం విడుదల చేయలేదని అన్నారు. పెంచిన జీతం విడుదల చేయాలని, 9 నెలల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి నుండి వంట సరుకులు, గిన్నెలు, గ్యాస్ తో సహ అన్ని ప్రభుత్వమే ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సామల రమ, గున్నాల రాజకుమారి, పోరెడ్డి ప్రమీల, జనగాం శోభ, పోచమ్మ, ప్రమీల, సరోజన, ఫర్వీణ, రమణ, ఉమ, స్వరూప, సుజాత, సీత, మహాలక్ష్మీ, ముత్యం రవీంద్ర, అంకం పద్మ, గోల్కొండ, రాజక్క, సుగుణ, బండారి రమ, భూక్య సారమ్మ, బుల్లెమ్మ, శోభ, రమ, చీకుర్తి ప్రమీల, లక్ష్మీ, రాజేశ్వరి, సమ్మక్క, నిర్మల, సుకన్య, రాధిక, భవాని, సునిత, జయ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు విద్యుత్ అధికారులకు పట్టవా..?

## విద్యుత్ అధికారులపై ఎంపిపి ఆగ్రహం..

**మల్హార్‌రావు, జూలై 11, ప్రభాతవార్త**
మండలంలోని రైతులు, ప్రజల సమస్యలు విద్యుత్ శాఖ అధికారులకు పట్టవా..అంటూ విద్యుత్ అధికారులపై ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారన తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మల్హార్‌రావు అధ్యక్షతన ఎంపిడిఓ నరసింహామూర్తి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలు శాఖల అధికారులు మూడు నెలల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. మండలంలోని శాత్రాజ్‌పల్లి, అడ్వాలపల్లి, కాపురం, తాడిచర్ల విద్యుత్ ఫీడర్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. విద్యుత్ అధికారులు ఎన్ని సార్లు సమస్యలు విన్నవించిన పరిష్కారం కావడం లేదన్నారు. ప్రతి నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేవో తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గైర్హాజరు అవుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, సభ్యులు హాజరుకాకపోవడం పట్ల ఎంపిపి అసహనం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, రాజు నాయక్, సిద్ధి లింగమూర్తి, ఎంపిటీసీలు ఏనుగు నాగరాణి, మల్కా కవిత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





# దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్

**బయ్యారం, జూలై11, ప్రభాతవార్త**
అభివృద్ధి, సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మొదటిస్థానంలో నిలుస్తుందని జిల్లాచైర్‌పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో రూ.18.12లక్షల వ్యయంతో జెడ్పిస్టేట్ మాచింగ్ గ్రాంట్ నుండి నిధులు మంజూరి చేసి ఐదుసీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకెళ్తుందని అన్నారు. రాష్ట్రమంత్రి సత్యవతిరాథోడ్ సహకారంతో మండలంలోని ప్రధాన సమస్యగా ఉన్న పోడుభూములకు పట్టాలు ఇచ్చామన్నారు. ప్రజల సహకారంతో జగ్గుతండాలో రూ.60లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తాను నిత్యం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఇకు ముందు కూడా పనిచేస్తానన్నారు. గతంలో కంటే ఇప్పుడు సిఎం కేసీఆర్ నాయకత్వంలో పాలన బాగుందని భవిష్యత్తులో కూడా ఇలాగే ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఆంగోతు శ్రీకాంత్‌నాయక్, జగ్గుతండా సర్పంచ్ బోడ రమేష్, ఎంపిటిసి తమ్మిశెట్టి కుమారి, గుంజా వీరస్వామి, వేల్పుల శ్రీనివాస్, షేక్‌బాబా, మంగిలాల్, కొత్త సామిరెడ్డి, ఎంపిడివో చలపతిరావు, రాజశేఖర్, వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి ఉష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో సాయి దత్త ఆలయాన్ని సందర్శించిన మంత్రి



**ప్రభాతవార్త-హన్మకొండ:**
అమెరికాలో సాయి దత్త ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించారు. అమెరికాలో పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలో నిర్వహిస్తున్న తానా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,తానా సభలు ముగిసిన తర్వాత అక్కడి ప్రముఖ ప్రాంతాలను సందర్శిస్తున్నారు. వివిధ ఉద్యోగాల కోసం సుదూర తీరాలకు చేరిన ప్రముఖ ఎన్ఆర్ఐల కోరిక మేరకు వారి ఇండ్లకు వెళ్లి వారి ఆతిథ్యం స్వీకరిస్తున్నారు. వారితో తమ ఆత్మీయతను పంచుకుంటున్నారు. ఎన్ఆర్ఐలను సంతోష పెడుతున్నారు. మళ్ళీ కలుద్దాము అంటూ,తమ మనోభావాలను వారితో షేర్ చేసుకుంటూ మమేకం అవుతున్నారు.తానా సభల కోసం అమెరికా చేరినప్పటి నుండి ఇతర ప్రజాప్రతినిధులతో, సినీ నటులతో, అహూతులతో, తానా ప్రతినిధులు,ఎన్ఆర్ఐ మిత్రులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి సందడి చేస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలోని సాయి దత్త ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో పూజలు చేశారు.ఆలయ అర్చకులు, నిర్వాహకులు మంత్రిని ఘనంగా స్వాగతించారు. వేద ఆశీర్వచనం అందించారు. ఆయన మరింత కాలం ప్రజా జీవితంలో అయు ఆరోగ్యలతో కొనసాడలని ఆకాంక్షించారు.దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు,ఆయన వెంట వెళ్లిన మిత్రులు, ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.

# జనాభా దినోత్సవంపై అవగాహన కలిగి ఉండాలి

## డీఈఓ జి. ఫాణిని

**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :**
విద్యార్థులు జనాభా దినోత్సవంపై అవగాహన కలిగి ఉండాలని, అలాగే పర్యావరణపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్నటువంటి నేరాలు, మోసాలను అరికట్టేందుకు విద్యార్థులు అవగాహన కలిగి వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ఈ పోటీలలో చల్వాయి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని అక్షయ ప్రథమ స్థానం పస్రా విద్యార్థినీ రశ్మిత రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. బండారుపల్లి విద్యార్థినీ సాత్విక్ తృతియ స్థానం గెలుపొందారు. వీరికి ప్రోత్సాహకంగా రూ. 500, రూ. 300, రూ. 200లు అందజేయడంతో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సమగ్ర శిక్ష క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి వ్యవహరించగా, అతిథులుగా డిసిఈబి కార్యదర్శి విజయమ్మ, కో ఆర్డినేటర్లు అర్శం రాజు, సాంబయ్య, రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



**మహబూబాబాద్, జూలై11, ప్రభాతవార్త**
ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.హరీష్‌రాజ్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రి నుండి నెహ్రుసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్ధాలు, సామాజిక అసమానతలు, ఆర్ధిక సమస్యలు, జీవన ప్రమాణాల అవగాహన, మేదోమధనం జరుపుటకు ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రపంచ జనాభాలో 17.85శాతం ఉండగా, జనాభా పెరుగుదల 0.99గా ఉందని దేశంలో ఒక చదరపు కిలోమీటర్‌కు 464మంది నివసిస్తున్నారని అన్నారు. జనాభా పెరుగుదలకు ప్రధానకారణం నిరక్ష్యరాస్యత, బాల్యవివాహాలు అని అన్నారు. ప్రతి సంవత్సరం వెయ్యిమంది జనాభాకు అదనంగా పదిమంది జమ అవుతున్నారని దీని వల్ల ఎన్ని ప్రణాళికలు చేసినా జనాభా విస్ఫోటనం వలన అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవల్సి ఉంటుందన్నారు. ప్రజలందరికి అవగాహన కల్పించి జనాభా స్థిరీకరణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి శాలువాతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో ఉమాగౌరి, అంబరీష, డాక్టర్ సుదీర్‌రెడ్డి, కెవి రాజు, కృష్ణార్జునరావు, మహేందర్‌రెడ్డి, పురుషోత్తం, గీత, వెంకన్న, మంగమ్మ, రుక్మద్దిన్, రామకృష్ణ, సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ విడుదల చేసిన ఇలా త్రిపాఠి



**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :**
నెహ్రూ యువకేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా కార్యాలయం ములుగులో ఈ నెల 14న సోషల్ వెల్ఫేర్ జాకారం గ్రౌండ్‌లో ఆజాద్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఉత్సవాలు నిర్వహించే పోస్టర్‌ను అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆవిష్కరించారు. 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు ఐదు ఈవెంట్లలో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, జిల్లా యువజన క్రీడా అధికారి పివిఆర్ చారి, డిడబ్ల్యుఓ ప్రేమలత పాల్గొన్నారు.

# గిరిజనుల అరాధ్య పండుగ సీత్లా

**నర్సింహులపేట, జూన్ 11, ప్రభాతవార్త**
గిరిజనుల ఆరాధ్య పండుగ సీత్లా పండుగను గిరిజనులు సాంప్రదాయ ప్రకారం జరుపుకుంటారని స్థానిక జడ్పిటీసి భూక్య సంగీత అన్నారు.మంగళవారం మండలంలోని పడమటిగూడెం గ్రామ శివారు గ్యామా తండాలో సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు భవాణి మాతకు దూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ....సీత్లా పండుగను గిరిజనులు భక్తిశ్రద్దలతో జరుపుకుంటారని, పశుపక్షాదులు,పాడిపంటలు చల్లంగా ఉండాలని కోరుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.



# కీటక జనిత వ్యాధులపై సమీక్షా సమావేశం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కాజీపేట వెంకటరమణ



**వరంగల్ జూలై11 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కీటిక జనిత వ్యాదుల నివారణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన మంగళవారం జిల్లాలోని వైద్యాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సుధీర్గంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిదిగా జోనల్ మలేరియా అధికారి డా.సునీల్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్థుతం రాష్ట్రంలో జిల్లాలో డెంగ్యూ మలేరియా వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నందున అన్ని రకాల ముందస్తు నివారణ చర్యలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. మలేరియా డెంగ్యూ వ్యాధుల ప్రభావిత ప్రాంతాలను ముందే గుర్తించి వ్యాధి నివారణ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 38 డెంగ్యూ కేసులు నాలుగు మలేరియా కేసులు నమోధు కాగా ఆయా గ్రామాల్లో ధోమల నివారణ చర్యలలో బాగంగా ధోమల నిర్మూలన మందులను పిచికారి చేయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని విధులపై నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల పర్యవేక్షణ అధికారి డా.చల్లా మధుసూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, మున్సిపల్ హెల్త్ అఫీసర్ డా.రాజేశ్, డిప్యూటి డిఎంహెచ్వో డా.ఐ ప్రకాశ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మాడిశెట్టి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది సవీన్ రాజ్ కుమార్, పాలకుర్తి సదానందం, రాజ్‌కుమార్, జిల్లాలోని అన్ని ఆరోగ్య శాఖ అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులకు సంఘీభావం

**ఎల్కతుర్తి జూలై11 ప్రభాతవార్తం**
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గతకొన్ని రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్మక్రమానికి ధామెర గ్రామ సర్పంచ్ చల్ల రవిందర్ రెడ్డి గ్రామ సంచాయితీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తూ చాలి చాలని జీతాలతో జీవనం సాగిస్తూ పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులకు జీవనంపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీల కార్మికులకు పర్మినెంట్ ఉధ్యోగులుగా పరిగనలోకి తీసుకోని ఉధ్యోగ భద్రత కల్పించాలని వేతనం పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట ప్రభుత్వానికి సూచించారు. పారిశుధ్య కార్మికులు లేకపోతే గ్రామాలు మైల పడుతాయని వర్షాకాలం వేల వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వెంటనే ప్రబుత్వం ఈ సమస్యను పరిష్కరించే చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాలంలోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమీ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు డా.ప్రబాకర్, అంబాల రమేశ్, గ్రామ పంచాయితీ కార్మికులు హన్మకొండ జిల్లా ప్రధాన కార్యర్శి గూడెల్లి లక్ష్మణ్, మండల అధ్యక్షులు రవిందర్ రావు, అన్ని గ్రామాల గ్రామ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ ప్రపంచ జనాభ దినోత్సవం ర్యాలిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కే.వెంకటరమణ జనాభా దినోత్సవ ర్యాలీని ఎంజీఎం నుండి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఐ.ఎంఏ.హాల్ వరంగల్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కాజిపేట వెంకట్రమణ మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ స్వాతంత్ర అమృత్ మహోత్సవాలను పురస్కరించుకొని కుటుంబ నియంత్రణపై ప్రతిజ్ఞ చేద్దామని తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్దతుల ద్వారా జనాభా నియంత్రించవచ్చని పేర్కొంటూ నేటికి ప్రపంచ జనాభా 800 కోట్లు కాగా మన దేశ జనాభా ఇప్పుడు చైనాను మించి మొదటి స్థానంలో భారతదేశం చేరుకున్నదని నూతన దంపతులు తాక్కలిక పద్ధతలులను పటించాలని, ఒక్కరు హద్దు- ఇద్దరు ముద్దు అనే నినాదంతో ప్రజలు ముందుకు వెళ్లాలని అధిక జనాభ వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించడం జరిగింది. వైద్య సిబ్బంది ప్రజలకు కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్దతులు, శాశ్వత పద్ధతుల పైన అవగాహన కల్పించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు పిల్లలకు వ్యాధినిరోధక టీకాలను 100 శాతం లబ్ధిదారులకు అందించాలని మాత శిశు మరణాలు లేకుండా ప్రజలకు అందించే ఆరోగ్య సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా చూడాలని తద్వారా ప్రజలకు భరోసా కల్పించవచ్చని తెలిపారు. అనంతరం ఐఎంఏ ప్రెసిడెంట్ డా.రాకేష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు ప్రజలకు మరింత పటిష్టమైన ఆరోగ్య సేవలు అందించాలని తద్వారా ప్రజల జీవన పరిమాణాన్ని పెంచవచ్చని ఆయన సూచించారు. అనంతరం జనాభా నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలతో పాటు మేమంటూ శాలువాతో డీఎంఅండ్‌హెచ్‌వో చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఒక అమ్మాయితో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న ఒక్క సంవత్సరం అంతకంటే ఎక్కువగా కాలం తాత్కలిక కుటుంబ నియంత్రణ పద్ధతిలో అవలంభించిన దంపతులకు లక్కీడిప్ ద్వారా ఎంపికైన కోట నిరంజన్‌రెడ్డి, గుగులోతు శ్రీలత ఒక్కొక్కరికి అవార్డు రూపాయలు 1000 డీఎంఅండ్‌హెచ్‌వో చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారి వివరాలు ఉత్తమ ఎన్.ఎస్.వి సర్జన్‌గా డా.ఎన్.గోపాలరావు డిప్యూటి డిఎంహెచ్‌వో సూపర్వైజర్ వరలక్ష్మి స్టాఫ్ నర్సు రజిత, ఫ్యామిలి ప్లానింగ్ సూపర్వైజర్ ఎండి. మసూద్ ఆరోగ్య కార్యకర్త లలిత ఆశా కార్యకర్త సులోచనకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడీషనల్ డీఎంహెచ్‌వో డా.సుధర్‌సింగ్, డిప్యూటి డీఎంహెచ్‌వో డా.ప్రకాష్, ప్రోగ్రాం అధికారి డా.మధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా.రాకేష్, పల్లె దావఖాన డాక్టర్లు డిప్యూటీ డెమోలు నవీన్, రాజ్‌కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి, సివో కొర్నాల్, సదానందం, ప్రసాద్, రామా, రాజేష్‌ఖన్నా, వివిధ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది, ఎంజిఎం నర్సింగ్ కాలేజ్ సిబ్బంది నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ అడ్మీషన్స్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2023-2024 విద్య సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని వరంగల్ దేశాయిపేటలోని సీకెయం కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం కోఆర్డినేటర్ డా.ఏ.ధర్మారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.శశిధర్‌రావు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్ ఓపెన్ ఇంటర్, లేదా రెండు సంవత్సరాల ఐటిఐ లేదా డిప్లామా పూర్తి చేసి, ఆసక్తి కలిగిన వారు జులై 31వ తేదిలోపు బీఆర్ఏవోయూఆన్‌లైన్.ఇన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని సంబంధిత సర్టిఫికెట్స్‌తో సహాయ కేంద్రానికి వచ్చి వెరిఫికేషన్ చేసుకొని వారికి నిర్ధారించిన ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి అడ్మీషన్ పొందగలరని వారు తెలియజేశారు. పూర్తి వివరాలకు సహాయ కేంద్రానికి గాని లేదా 7382929618 నెంబర్‌ని సంప్రదించాలని గలరని తెలియజేశారు.






# మండలంలో ఘనంగా బండి జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి జూలై11 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ జన్మదిన వేడుకలు మంగళవారం మండల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా హన్మకొండ జిల్లా బిజెపి కార్యదర్శి మాచర్ల కుమారస్వామి పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు స్వట్లు కేకు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కరీంనగర్ ఎంపిగా గెలిచిన అనతి కాలంలోనే నియోజకవర్గంలో సైనిక్ స్కూల్, రైల్వే లైన్, మండలం నుండి మెదక్ వరకు జాతీయ రహదారి, ఇలా కోట్ల రూపాయలతో అబివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో బిజెపి అభివృద్ధికి అభిమానుల సునామి సృష్టించాడని రాష్ట్ర స్థాయిలో బిజెపికి ఊపు తీసుకు వచ్చాడని తెలిపారు. ఈ కార్యమ్రంలో సీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమురయ్య, ఊసకోయిల కిషన్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబీర్ కవిత, ప్రకాశ్ గోదల కవిత, సంపత్ ఊసకోయిల కిషన్ మెట్టు అశోక్ రావు, బోల్లంపల్లి శ్యాం దొంగల వేణు, భైరి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అల్టిట్యూడ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

## యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్ నాయక్

**ఎల్కతుర్తి జూలై11 ప్రభాతవార్తం**
మండల కేంద్రంలోని అల్టిట్యూడ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలలో నిభందనలకు విరుద్ధంగా విద్యార్థులకు నోట్ బుక్స్, మెటీరియల్, టెక్స్ట్ బుక్స్ అదిక దరలతో విక్రయిస్తున్నారని సంబందిత అధికారులు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విధ్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్బంగా రాజేశ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా పాఠశాల యాజమాన్యం కార్యకలాపాలు నిర్వహిస్తుందని అధిక ఫీజులు అధిక ధరలతో పుస్తకాలు నోట్‌బుక్స్ విక్రయిస్తున్నారని అన్నారు. విధ్యతో వ్యాపారం చేస్తున్న పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్కూల్ ప్రారంభంలో నైనా విధ్యాధికారులు పర్యవేక్షించక పోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యంతో కుమ్మక్కై చర్యలు తీసుకోక పోవడంతో విధ్యార్థుల తల్లిదండ్రులు ఆర్ధికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వ అదికారులు స్కూల్ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరించకుండా సామాన్య ప్రజలకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరి హరీష్, ప్రశాంత్, విధ్యార్థుల తల్తిదండ్రులు పాటి రాజేశ్, మహేశ్, రమేశ్, రాంబాబు, మురళి, రాజిరెడ్డి తదితరలు పాల్గొన్నారు.



జనగామ వార్త



# హామీల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

-మాజీ టీపీసీసీ అధ్యక్షులు

పొన్నాల లక్ష్మయ్య



*జనగామ, జూలై 11 (ప్రభాతవార్త :*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరులో సామాన్యప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆరోపించారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను పట్టించుకోవడం మరిచారని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ ఇప్పటివరకు కాలేదని రైతులకు కొత్తరుణాలు లేక సరైన వర్షాపాతం లేక కన్నీరు పెడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు ప్రధానంగా దేశంలో పెరుగుతున్న ధరలే అని అన్నారు. సామాన్యుడిపై భారం మోపి అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ రాజకీయ పార్టీలు ప్రజాసమస్యల కోసం కాకుండా వారి స్వలాభాల కోసమే పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశంలో పాలన మోడీ కోసమా కేసీఆర్ కోసమా అంటూ త్వరలోనే మోడీ తీహారుకు కేసీఆర్ చంచల్‌గూడా జైలుకు వెళ్తారని ఇందుకు సరైన బుద్ధి ప్రజలే చెబుతారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం ఎన్నికలు వస్తున్నాయని వాటిల్లో చేసిన పనులు ఏమున్నాయో చూపించుకోవాలంటూ ఇప్పటికిప్పుడు జాతీయ రహదారులు నిర్మాణం పనులు శంకుస్థాపనలు చేస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం అని వారి వైఖరిని వ్యతిరేకించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా నర్మెట మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాకాంబరిగా బాలాజీనగర్ రేణుక ఎల్లమ్మ

*జనగామ, జూలై 11 (ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని మూడవ వార్డులో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆషాడమాసం పురస్కరించుకుని వైభవంగా ఉత్సవాలు జరిగాయి. అమ్మవారు శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. కాలనీలోని మహిళా భక్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి జలకడవలతో పుష్పాభిషేకం, కళశాలలో తీర్థొక్క నైవేద్యాలతో అభిషేకాలు చేశారు. ఆలయంలో బోనంలోని నైవేద్యాన్ని అందించి కట్నకానుకలు సమర్పించారు. దూడల రమేష్ శోభ దంపతులు అమ్మవారికి జలకడవతో అభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, అతివృష్టి అనావృష్టి లేకుండా పాడి పంటలతో పిల్లాపాపలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో పూజారులు మాదాసు రాజేశ్వర్‌భార్గవ, లలిత భార్గవ, ఆలయ ప్రతినిధులు మెరుగు సుజాత లగిశెట్టి పద్మ, దూడల శోభ, బొడ్డులక్ష్మీ, లోనెమంజుల, మంగ మమత, ఆలేటిపద్మ, వేముల్ల సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పురోభివృద్ధికి మహిళలకు ఉచిత శిక్షణ

*జనగామ టౌన్, జూలై 11 (ప్రభాతవార్త :*



ఆర్థిక పురోభివృద్ధికి మహిళలకు ఉచిత శిక్షణను శ్రీకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ చేపట్టింది. ఈసంస్థ ద్వారా 30మంది మహిళలకు మూడురోజుల పాటు శిక్షణకేంద్రం జనగామ-సూర్యాపేట రోడ్డులోని మార్వెస్ అకాడమి ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శిక్షణలో ఆసక్తి ఉన్న మహిళలకు వాషింగ్‌పౌడర్, దూప్‌స్టిక్స్‌పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మార్వాన్ హోప్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సంస్థ నిర్వాహకురాలు దీప్తిరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఉపాధికల్పన కోసం ఎంతో ఉపయోగం ఉంటుందని, చిన్న వ్యాపారంపై జీవన నైపుణ్యాలు చేతివృత్తుల గురించి వివరించారు. మహిళలు ఇంట్లోనే ఉంటూ ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా శ్రీకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ వారు ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. నిర్వాహకులు ఆలేటి కల్పలత, ట్రైనర్స్ మంజుల, చిన్నోజు సుందరయ్య, టీవీ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువులో రాణించాలి

*బచ్చన్నపేట, జూలై 11(ప్రభాతవార్త :*



మండలం లోని లింగంపల్లిలో మాజీ జడ్పీటీసీ సభ్యులు వేముల స్వప్న విద్యాసాగర్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంపాక్స్ బాక్సులు పెన్సిల్ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థులు మరింత చదువులో రాణించాలన్నారు. అందుకే తనవంతుగా ఈ చేయూత నిచ్చామని అన్నారు. కార్యక్రమంలో కేశిరెడ్డిపల్లి ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, జంగిటి సిద్దులు, గద్దల కిషోర్ పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సరానికి స్పాట్ కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూలై 11 (ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరానికి స్పాట్ కౌన్సిలింగ్‌కి ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుంచి ఈనెల 11 నుంచి 20వ తేదీవరకు దరఖాస్తు చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.హరిప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీ విద్యార్థినిలకు 70శాతం సీట్లు, మిగతా వర్గాల విద్యార్థినిలకు పదిశాతం కలవు అని, తమ కళాశాలలో బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ(డేట్ సైన్స్), బీఎస్సీ(బీజడ్‌సీ), బీఎస్సీ(ఎంజడ్సీ), బీకాం(సీఏ) బీఏ(హెచ్ఈపీ) కోర్సులు ఉన్నాయని తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ అయిన కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, బోనోఫైడ్, ఇంటర్ మార్క్‌షీట్, ఆధార్‌కార్డు, 5-పాస్‌పోర్ట్‌సైజ్ పోటోలు, రేషన్‌కార్డు, ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ అండ్ కండక్ట్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9949698695 / 9398051182 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందించిన జీపీ కార్మికులు

*కొడకండ్ల, జూలై 11 (ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అన్ని గ్రామపంచాయతీ కార్మికుల ఆరవ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం మండల అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందచేసి నిరసన తెలిపారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి యాకన్న, పాల్గొన్నారు.

## రైతులందరికి రుణాలు అందించాలి

*జఫర్‌గడ్, జూలై 11 (ప్రభాతవార్త :*



స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులందరికి కొత్తరుణాలు అందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జఫర్‌గడ్ మండలకేంద్రంలోని ఏపీజీవీబీ ఎదుట రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు అధికారులకు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష లోపు రుణాలను ఏకకాలంలో మాఫీచేయాలని, రైతుబంధు ధాన్యం డబ్బులు ఉపాధిహామీ డబ్బులు జమ చేయకుండా ఐతులకు వెంటనే అమలుచేయాలన్నారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో ప్రజల వద్ద సేకరించిన డిపాజిట్లనుంచి 18శాతం చిన్న స్వర్ణకార రైతులకు పంట రుణాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ బ్యాంకు మేనేజర్లు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఆర్‌బీఐ నిబంధనలు అమలు చేయని బ్యాంకు మేనేజర్లపై చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య, కాట సుధాకర్, వేల్పుల పెద్దరాములు, నీరటి కొమురయ్య, ఎర్ర రవి, ఇక్బాల్, కుమార్, మొగిలి, ప్రసాద్, వెంకటయ్య పాల్గొన్నారు.

# జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి..

*రఘునాథపల్లి, జూలై 11 (ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గత కొద్దిరోజులుగా జరుగుతున్న జీపీ కార్మికుల సమ్మెలో భాగంగా కార్మికులంతా కలిసి మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. సమ్మెకు సీపీఐ పార్టీ తరపున మండల కార్యదర్శి కావటి యాదగిరి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769గ్రామపంచాయతీలలో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. వీరిలో పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్‌లు, డ్రైవర్లు, కారోబార్‌లు, బిల్ కలెక్టర్ ఇలా వివిధ కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పారిశుధ్య పనులు చేస్తున్నా జీపీ కార్మికులందరికి ప్రభుత్వం స్థిరమైన వేతనాలు ఇవ్వాలని చెబుతున్నప్పటికీ ఆ బాధ్యతను మరిచి ప్రభుత్వాలు కుంటిసాకులు చెబుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులందరికి ప్రభుత్వం వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ పంటలసాగుతో అధిక లాభాలు పొందవచ్చు



**పాలకుర్తి జూలై 11 ప్రభాతవార్త :** ఆయిల్‌ఫామ్ పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని దర్దెపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ జిల్లా ఉద్యానశాఖ అధికారి లత సముద్రాల అశోక్ తన పొలంలో సాగుచేస్తున్న ఆయిల్‌ఫామ్ పంట క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిసదుపాయం కలిగిన ప్రతి రైతుకూడా ఆయిల్‌ఫామ్ పంట సాగుకు మొగ్గుచూపాలని, మొక్కలునాటినప్పటి నుంచి నాలుగు సంవత్సరా తరువాత దిగుబడి ప్రారంభమై 30సంవత్సరాల వరకు ఎలాంటి పెట్టుబడి లేకుండా ఆదాయం వస్తుందని అన్నారు. పంట సాగుకు ప్రోత్సాహం కింద ప్రభుత్వం నుంచి మొక్కలకు డ్రిప్ సదుపాయానికి రాయితీలు ఇవ్వబడుతున్నాయని చెప్పారు. ఆయిల్‌ఫామ్ వేసిన రైతుకూడా తన పంట సాగుచేయడం ఎంతో సంతృప్తికరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏవో వరలక్ష్మి, హెచ్ఓ ధీరజ్, ఏఈవో లు సరితకుమారి, వెంకటేశ్, ఫీల్డ్ ఆఫీసర్, వరుణ్ పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## పుస్తకపఠనం ద్వారా విద్యార్థుల్లో ఉజ్వలభవిష్యత్



**బచ్చన్నపేట, జూలై 11 ప్రభాతవార్త :** పుస్తకపఠనం ద్వారా విద్యార్థుల్లో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జనగామ జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన సుమాలని కొనియాడారు. ఈ మేరకు మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బచ్చన్నపేట, పడమటికేశ్వాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి రామచంద్రాపూర్ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా పుస్తక పఠనోత్సవం జరుగుతుందన్నారు. దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులను వివరించాలన్నారు. చదువుపట్ల ఆసక్తి, విజ్ఞానం పెంపొందించే విషయాలను విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో డీసీఈబీ జనగామ జిల్లా కార్యదర్శి రామరాజు, మండల నోడల్ అధికారి మూరినత, ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఇన్సూరెన్స్ ఐడీకార్డులు అందచేత

**చిల్పూర్, జూలై 11 ప్రభాతవార్త :**



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో ముదిరాజ్ మండలి చైర్మన్ బండ ప్రకాష్ పిలుపుమేరకు మంగళవారం ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల కిష్టయ్య ఆధ్వర్యంలో 201మందికి కులసభ్యత్వం కార్డులు, ఇన్సూరెన్స్‌లు అందచేయడం జరిగింది. ముదిరాజ్ సభ్యులు అన్ని కులాల్లో కంటే ఎక్కువ జనాభా గలదని, ముదిరాజ్‌లకు ఉన్నటువంటి సదుపాయాలు అందచేయాలని పేర్కొన్నారు. జిల్లా సొసైటీ అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు, ఇప్పంతుల రవి, పోలవేణి వెంకట్‌రాజయ్య, గ్రామశాఖ లీడర్లు, పోలాబోయిన జోగులు, భాషబోయిన తిరుపతి, బండి బాలరాజ్, గుర్రపు నాగులు, పిట్టల రాజయ్య, కావటి రాజయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 20న జరిగే రాష్ట్ర స్థాయి అర్చక ఉద్యోగుల సమావేశం విజయవంతం చేయాలి

**పాలకుర్తి, జూలై 11 ప్రభాతవార్త :** ఈనెల 20వ తేదీన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బీచుపల్లి ఆంజనేయస్వామి దేవస్థానంలో జరిగే రాష్ట్రస్థాయి అర్చక ఉద్యోగ సిబ్బంది సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్.శర్మ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, శ్యాంసుందర్, ఆనంద్‌శర్మ తదితరులు హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ హాజరవుతానని హామీ ఇచ్చినట్లు అర్చక ఉద్యోగం జేఏసీ తెలిపింది. కార్యక్రమంలో ఆనంద్ శర్మ, నిత్యానందం మారుతి, నగేష్, సూర్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 'భోజనం' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ కరకగూడెం మండల కార్యదర్శి కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో టోకెన్ సమ్మె నిర్వహించారు. ఆ సమ్మె శిబిరం కాంతారావు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలు జీతం ఇస్తామని జీవో విడుదల చేశారని అది ఇంతవరకు జమ కాలేదని అన్నారు. కార్మికులు ఆకలితో అలమటిస్తుంటే. పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా పెంచిన జీతాలు ఇవ్వకుండా, కొత్తగా అమలు చేయాలని చెప్పటం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసి పెంచిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి, ప్రభుత్వమే టెండర్ విధానం ద్వారా కోడిగుడ్లను యూనిఫామ్, వంట పాత్రలు ప్రభుత్వం సరఫరా చేయాలని. డిమాండ్ చేశారు. గొగ్గలి భద్ర, కాలం వెంకటనర్సమ్మ, తాటి లక్ష్మి, గొంది ఈశ్వరి, బోండ్ల రమాదేవి, ఢిల్లి లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

## లో ఓల్టేజ్ సమస్యను తీర్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**అశ్వాపురం, జూలై11, ప్రభాతవార్త.** మండలపరిధిలోని మొండికుంట పెట్రోల్ బంక్ ప్రాంతంలోని ప్రజలు లో ఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గతనెల సర్పంచ్ మర్రి మల్లారెడ్డి విద్యుత్‌శాఖ డీఈ దృష్టికి తీసుకెళ్ళగా, స్పందించిన డీఈ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయగా, మంగళవారం విద్యుత్‌సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. దీంతో లో ఓల్టేజ్ సమస్యతీరిన ఆ ప్రాంతవాసులు, సర్పంచ్ విద్యుత్‌శాఖ అధికారులకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, లైన్ ఇన్స్‌పెక్టర్ కోటేశ్వరరావు, జెఎల్ఎం సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజీ కొత్తూరులో ముమ్మరంగా పారిశుధ్యపనులు

**అశ్వాపురం, జూలై11, ప్రభాతవార్త.** మొండికుంట పంచాయతీలోని బీజీ కొత్తూరులో మంగళవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కచ్చా డ్రైన్‌లు శుభ్ర పరచుట, మురుగునీరు నిల్వ వుండకుండా డ్రైనేజీలు బాగుచేయడం, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి పనులను చేపట్టనున్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన పడకుండా వుండేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్సీ పల్లా జన్మదిన వేడుకలు

**చిల్పూర్, జూలై 11 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు. అదేవిధంగా చిల్పూర్‌లో జీపీలో, రాజవరం గ్రామంలో కేక్ కట్‌చేసి వేడుకలు చేసుకున్నారు. ఈసందర్భంగా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి చిన్నపెండ్యాలలో కేక్ కట్‌చేసి అనంతరం అన్నదానం కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రమేష్‌నాయక్, కోఆర్డినేటర్ రంజిత్‌రెడ్డి, పల్లా యువసేన అధ్యక్షులు రాకేష్‌రెడ్డి, సర్పంచ్ రాజ్‌కుమార్, రైతు కోఆర్డినేటర్ జంగం యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు పొలపెల్లి రంజిత్‌రెడ్డి, అలుగు అశోక్, శ్రీను, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**చిల్పూర్, జూలై 11 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తంచేస్తూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికాలో చేసిన ప్రకటన నేపథ్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి దహనం కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, రైతు కోఆర్డినేటర్ జంగం యాదగిరి, మండల కోఆర్డినేటర్లు శ్రీను, సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జిల్లా స్థాయి పోస్టర్ తయారీ పోటీలు

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎస్సీఈఆర్టీ ఆదేశాల మేరకు అసిస్టెంట్ డైరెక్టర్ ఎం రాజేందర్ అధ్యక్షతన అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాగిత లక్ష్మణ్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్య ద్వారా జ్ఞానాన్ని ఆర్జించి జ్ఞానంతో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాగిత లక్ష్మణ్ మాట్లాడుతూ మారుతున్న ప్రపంచంలో పర్యావరణంలో జీవనానికి హానీ కలిగించే బౌతిక రసాయనిక జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయని అన్నారు. దీని వలన ప్రతి చోట నీటి సాంద్రత పెరిగి పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలన్నారు. ఈ పోటీలలో 11 మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరి భద్రయ్య, కుసుమ క్రిష్ణమోహన్, వెంకటేశ్వర్లు, నరేష్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న మెకానిక్ నాగవెల్లి అనంతచారి కుటుంబానికి మంగళవారం రూ. 18 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గెద్దెడ రాము, పట్టణ అధ్యక్షుడు కొండబత్తుల శంకర్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయంను అందించారు.

## మైనార్టీ సెక్రటరిని కలసిన గ్రంధాలయ చైర్మన్

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*

హాజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని హైదరాబాద్ చేరుకున్న రాష్ట్ర మైనార్టీ గురుకుల సెక్రటరి, మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్ షాఫీ ఉల్లాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలలు, కాలేజిల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరినట్లు రమేష్ తెలిపారు.



# కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*



సింగరేణి ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కార్పోరేట్ అధికారులు పర్సనల్ విభాగంకు చెందిన అధికారులకు సూచించారు. సింగరేణి కార్పోరేట్ అధికార బృందం నుండి జిఎం పర్సనల్ (ఐఆర్అండ్‌పిఎం) బి హనుమంతరావు, జీఎం పర్సనల్ కే బసవయ్యలు పలు అంశాలపై దృశ్య మాధ్యమం ద్వారా అన్ని ఏరియాలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం హనుమంతరావు మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డు యొక్క కొత్త వేతనాలు అన్ని ఏరియాలలో ప్రతి ఉద్యోగికి అమలు పరచటం జరిగిందా అనే విషయం చర్చించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే తెలియపరచాలన్నారు. ఉద్యోగుల డిసిప్లీనరీ యాక్షన్ కేసులు, కోర్టు కేసులు ఏమైనా పెండింగ్‌లో ఉంటే సత్వరమే పరిశీలించి తదుపరి నిర్ణయాలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గైర్హాజర్ కార్మికులను ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ నిర్వహించి విధులకు హాజరు అయ్యేలా చూడాలన్నారు. క్యాడర్ స్కీం ప్రమోషన్‌లను ఎప్పటికప్పుడు అమలు పరిచేలా కృషి చేయాలని, ఏమైనా బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలి ఉంటే కంపనీ నియమ నిభంధనలకు అనుగుణంగా భర్తీ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ క్రాంతికుమార్, శ్యాంప్రసాద్, రాజు పాల్గొన్నారు.

## వంట కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*



వంట కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు సమ్మె కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ఫిబ్రవరి 2022లో వంట కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటన చేయటం జరిగిందని, వారికి ఇప్పటి వరకు అట్టి వేతనాలు చెల్లించటం లేదని అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు. నాయకులు కొరిమి సుగుణ, వేముల శ్రీకాంత్, మెరుగు రమేష్, కడారి భవాని, భాగ్య, పద్మ, బానుమతి, సుగునమ్మ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*భూపాలపల్లిరూరల్, జూలై11, ప్రభాతవార్త*



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో మంగళవారం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. 24 గంటల కరెంట్ పట్ల అసహనం వ్యక్తం చేస్తూ రైతులకు 24 గంటల కరెంట్ చాలని వ్యాఖ్యానించటం పట్ల తీవ్రంగా ఖండిస్తూ దిష్టిబొమ్మను ద్వంసం చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎండి మైనోద్దిన్, తెలంగాణ జాగృతి నియోజక వర్గ కన్వీనర్ చిందం కిరణ్, నాయకులు ముజాహిద్, గౌడ మహేష్, కౌటం లక్ష్మయ్య, బీర్తీరవి, పినగాని నర్సయ్య, నలిమెల తిరుపతి, లక్కాకుల శ్రీనివాస్, మామిడి రాజ్‌కుమార్, కందునూరి మహేందర్, రవీందర్ పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, జూలై 11 - ప్రభాతవార్త:* సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. పాత పాల్వంచలోని తన నివాసంలో పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాలకు చెందిన 32 మంది పేదలకు సీఎం సహాయనిధి చెక్కులు అందించారు. మొత్తం రూ.22 లక్షల విలువైన చెక్కులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*భూపాలపల్లిరూరల్, జూలై11, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని నందిగామ, ఆజంనగర్ గ్రామాల్లో రూ. 5 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి శంకుస్థాపన చేశారు. పందిపంపుల నుండి స్తంభంపల్లి వరకు 1.56 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, పందిపంపుల గ్రామానికి చెందిన గిరిజనులు 22 మంది లబ్ధిదారులకు 79 ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలను అందజేశారు. ఆజంనగర్ 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మున్నూరుకాపు, పెరక కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు రూ. 20 లక్షలు కేటాయించగా, ఆజంనగర్ నుండి పెగడపల్లి వరకు 300 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో 3000 పెన్షన్ చెల్లించటం లేదని, 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వటం లేదని అన్నారు. ఆజంనగర్ గ్రామంలో ఇప్పటి వరకు 1.05 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టామని, మరో 25 లక్షల నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసిఆర్‌ను మూడవ సారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, ఎంపిపి మందల లావణ్య, పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, సర్పంచ్ రాజమ్మ, జంగ సునిత, మండల పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మేటి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బండిసంజయ్ జన్మదిన వేడుకలు



*గార్ల, జులై11 ప్రభాతవార్త:*
బారతీయ జనతాపార్టి జాతీయనాయకులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఆసుత్రిలో మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్ జైన్ ఆద్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రికి కుర్చీలు అందించి, వైద్యులతో కలిసి రోగుల కు పండ్లు పంపిణి చేశారు. ప్రజాసేవయే లక్ష్యంగా పార్టిలో పనిచేస్తున్న బండిసంజయ్ జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రదానకార్యదర్శి వెంగళి బుచ్చిబాబు, ఉపాద్యక్షులు గుగులోత్ దేవా, యువమోర్చా అద్యక్షులు ఎడ్ల రాజశేఖర్, కత్తిరాజేష్, చిరు, తదితరులున్నారు.

## సమస్యలను పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి




*గార్ల, జులై11 ప్రభాతవార్త:*
గ్రామపంచాయితీలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ జీపికార్మికులతో కలిసి స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తు కోరారు. ప్రవేటు వ్యక్తులతో నిర్వహిస్తున్న పంచాయితీ పారిశుద్య పనులను కార్మికులు అడ్డుకోవడం జరిగింది. సమ్మె ఆరవ రోజుకు చేరుకున్నా ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యపుదోరణి వీడి జీపి ఉద్యోగ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గిరిప్రసాద్, గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రసహాయ కార్యదర్శి బండ్లఅప్పిరెడ్డి, అద్యక్షులు పిడమర్తి దాసు, ప్రదానకార్యదర్శి దస్తగిరి, ఉపేందర్, కిరణ్, కిషన్, సర్వయ్య, శ్రీను, భద్రు, అశోక్, కిషోర్, తిరుపతయ్య, తదితరులున్నారు.

## విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

*గార్ల, జులై11 ప్రభాతవార్త:*
ప్రవేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల, కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు వామపక్ష విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో బుధవారం చేపట్టనున్న విద్యాసంస్థ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు మాగంలోకేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బాణోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన సన్నాహక కార్యక్రమంలో మాట్లాడుతు రాష్ట్రంలో ఖాళీగాఉన్న 17500 ఉపాద్యాయ పోస్టులను, కళాశాలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని తక్షణమే భర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెలగడుస్తున్నా మౌళికసదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవచూపడం లేదని విమర్శించారు. ప్రభుత్వ కళాశాలలో మద్యాహ్న భోజనపథకాన్నిఅమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని, విద్యా సంస్థలలోనే పుస్తకాలను అమ్ముకుంటు విద్యావ్యాపారంగా మార్చుతు న్నారని ఆరోపించారు. (నేటి బంద్‌కు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు దూపాటి భరత్, నవీన్, ముకేష్, తదితరులున్నారు.

## బిఎస్‌పిలో పలువురు చేరిక

*గార్ల, జులై11 ప్రభాతవార్త:*
మండల పరిధి నుండి భారిసంఖ్యలో మహిళలు, వ్యక్తులు చేరినట్లు బహుజన సమాజ్ పార్టి మండల అద్యక్షులు అజ్మీర వెంకన్న అన్నారు. పోలింగ్‌బూత్ కమిటీల సమీక్ష సమావేశంలో రాష్ట్ర కోఆర్టినేటర్ డాక్టర్ వెంకట్ చౌహన్ పార్టిలో చేరిన వారికి పార్టికండువాలు కప్పి పార్టిలోకి అహ్వానించారు. అజ్మీర వెంకన్న మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో నీలిరంగు జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా శక్తివంచన లేకుండా శ్రమించాలని కోరారు. కొత్తగా నియమితులైన పార్టి మండల ఉపాద్యక్షులు మల్లేష్‌యాదవ్, ప్రదానకార్యదర్శి ఆంగోత్ రాంకుమార్, కార్యదర్శి మాళోత్ సుధాకర్, మీడియా ఇన్‌చార్జ్ హలావత్ వాగ్య, మండల యూత్ ప్రసిడెంట్ వాంకుడోత్ సంతోష్, వైస్‌ప్రసిడెంట్ బాణోత్ జీవన్, బివిఎఫ్ కార్యదర్శి వాంకుడోత్ మోహన్‌నాయక్, కమిటి సభ్యులకు నియామకపత్రాలను అందించినట్లు వెంకన్న తెలిపారు.

## నిబద్ధతతో పనిచేయాలి



*మరిపెడ, జూలై11, ప్రభాతవార్త*
గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో, నిబద్ధతతో పనిచేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని తండధర్మారం గ్రామంలో జాతీయస్థాయిలో కేంద్రప్రభుత్వం అందించే స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ 2023 అవార్డు కొరకు రాష్ట్ర ప్రత్యేక బృందం గ్రామాల్లోపర్యటించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, సిసిరోడ్లు, డ్రైనేజి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తడిచెత్త తడి బుట్టలో, పొడి చెత్త పొడి బుట్టలో వేసి గ్రామాలలో ప్రతి వీదిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిజనల్ వ్యాదులు దరిచేరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పరిశీలనలో ప్రత్యేక బృందం ఈడి నాగభషణం, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, సర్పంచ్ లక్ష్మి, లక్‌పతి, మాజి ఎంపిపి వెంకన్న, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు లెనిన్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి



*మరిపెడ, జూలై11, ప్రభాతవార్త*
గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయమైందని వారి డిమాండ్‌లో తక్షణమే పరిష్కరించాలని బిఎస్పి డోర్నకల్ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందడంలో క్రియాశీలక పాత్రపోషిస్తున్న కారోబార్లను ఆర్థికంగా ఆదుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు జానిమియా, ఉప్పలయ్య, వీరన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబానికి పరామర్శ



*మహబూబాబాద్ రూరల్, జూలై11, ప్రభాతవార్త*
మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన ఎంపిటిసి చింతల సైదులు సొదరుని కుమార్తె మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట నాయిని రంజిత్, తేళ్ల శ్రీనివాస్, లూనావత్ అశోక్, సత్యనారాయణరావు, సంద వీరన్న, వెంకన్న, యాళ్ల మురలీధర్‌రెడ్డి, రాఘవులు, లక్ష్మారెడ్డి, రాములు, వీరునాయక్, మక్బుల్ తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## నేటి బంద్‌ను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై11, ప్రభాతవార్త*



ప్రగతిశీల ప్రజాస్వామ్యం ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా పాలకుల నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రభుత్వం ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలను అందలాన్ని ఎక్కిస్తున్నాయని విమర్శించారు. విద్యాసంస్థలు ప్రారంభమై నెలరోజులు పూర్తి అయినా నేటికి పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో సుమారు 30వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇప్పటివరకు ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేసి నిధులు సక్రమంగా ఖర్చుచేసే విధంగా చూడాలని కోరారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు ఫీజుదోపిడికి పాల్పడుతున్నాయని వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు బంద్ తలపెడుతున్నామని పాఠశాలల యాజమాన్యం, విద్యార్థులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోజ్, అరవింద్, మహేందర్, ప్రణయ్, గోపాల్‌వర్మ పాల్గొన్నారు.

## పుల్లయ్య మరణం బాధాకరం

*మహబూబాబాద్, జూలై11, ప్రభాతవార్త*



మున్సిపాలిటి పరిధిలోని మూడుకోట్ల సెంటర్‌కు చెందిన ఎం.పుల్లయ్య మరణం బాధాకరమని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, తేళ్ల శ్రీనివాస్, మార్నేని రఘు, నాయిని రంజిత్, లునావత్ అశోక్, మార్నేని కిరణ్, వీరునాయక్ ఉన్నారు.

## రేపటి నుండి వ్యవసాయ మార్కెట్ పున:ప్రారంభం

*మహబూబాబాద్, జూలై11, ప్రభాతవార్త*
రేపటి నుండి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పున:ప్రారంభమవుతుందని మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. రైతుల సౌకర్యార్థం కోల్డ్‌స్టోరేజ్‌లో నిలువ చేసిన రైతులు మిర్చిశాంపిల్ రెండు బస్తాలు మార్కెట్‌యార్డుకు తెస్తే వాటికి ఈనామ్ ద్వారా ధర నిర్ణయించడం జరుగుతుందని తద్వారా కోల్డ్‌స్టోరేజ్‌లో విక్రమించకుండా మార్కెట్ యార్డులోనే విక్రయించుకునే సదుపాయం కల్పించబడిందన్నారు. ప్రతి మంగళవారం, గురువారం మాత్రమే మిర్చి క్రయవిక్రయాలు జరుగుతాయని ఉదయం 9.45గంటల లోపే మార్కెట్‌కు వచ్చి లాట్ ఐడి తీసుకోవాలని సూచించారు. రైతులందరు నాణ్యమైన, తేమలేని మిర్చిని తీసుకొచ్చి మంచి ధర పొందవచ్చని సూచించారు.

## ఘనంగా శీతిలి పండుగ వేడుకలు



*మరిపెడ, జూలై11, ప్రభాతవార్త*
గిరిజనుల సాంప్రదాయ పండుగ అయిన సీతిలి పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్న,పెద్ద, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా ప్రకృతిని ఆరాదిస్తూ కులదేవతలను పూజిస్తూ ఆనందోత్సవాల నడుమ కోలాటాలు వేస్తూ భాణాసంచా పెలుస్తూ పండుగ జరుపుకున్నారు. వర్షాలు సంమృద్ధిగా కురువాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశువులు ఆరోగ్యంగా ఉండాలని వనదేవతలను వేడుకున్నారు.

# ఘనంగా సీత్లా భవాని పండుగ

తొర్రూరు,జులై 11,ప్రభాతవార్త,



ప్రకృతి దేవతలను ఆరాధిస్తూ పశుసంపద వర్ధిల్లాలని,చెరువులు,కుంటలు నిండి సమృద్ధిగా పంటలు పండాలని గిరిజనులు జరుపుకునే పురాతన సంప్రదాయ పండుగ సీత్లా భవాని(దాటుడు)పండుగ మంగళవారం తొర్రూరు డివిజన్‌తో పాటు మండలంలోని అన్ని తండాలలో ఘనంగా నిర వ్రహించారు.తండా పొలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య దేవతలను ఏడుగురిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పులతో యువతులు, మహిళలు, చిన్నారులు నృత్యాలు చేసుకుంటూ దేవతల వద్దకు సమూహంగా వెళ్ళి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు భాగా కురువాలని పంటలు భాగా పండి పిల్లపాపలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనాదిగా వస్తున్న జంతుబలి(గొర్రెపోతు)ఇచ్చి ఓ పేగును భవానీల ప్రతిమల నుంచి లుంకడ్యా ప్రతిమ వరకు పరిచి,తండా పశువులన్నింటిని పరిచిన పేగు పైనుంచి దాటించారు.పూజారి వాంసిడో మిశ్రమాన్ని అన్ని పశువులపై చల్లారు.బలిచ్చిన మాంసంతో సలోయి వండి తండావాసులంతా అమ్మవార్లకు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ నాయక్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాలోత్ కాలు నాయక్,లకావత్ శోభన యాకూబ్,మాలోత్ యాకమ్మ కిషన్ హపావత్ సురేష్, జాటోత్ విజయ్,పాడ్యా రమేష్, గుగులోతు సరస్వతి,బీఆర్ఎస్ మండల కోశాధికారి బానోత్ వీణ నాయక్,బీఆర్ఎస్ యూత్ నాయకులు బానోత్ రాజుకుమార్, మాలోత్ సుధాకర్ నాయక్ తండావాసులు మాలోత్ కోటిరామ్, వెంకన్న, భీమా, సోమ్లా, హేమ, బాబు,రవి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ‘భోజనం’ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ కరకగూడెం మండల కార్యదర్శి కొమరం కాంతారావు డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో టోకెన్ సమ్మె నిర్వహించారు.ఆ సమ్మె శిబిరం కాంతారావు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలు జీతం ఇస్తామని జీవో విడుదల చేశారని అది ఇంతవరకు జమ కాలేదని అన్నారు.కార్మికులు ఆకలితో అలమటిస్తుంటే. పెండిగ్ బిల్లులు ఇవ్వకుండా పెంచిన జీతాలు ఇవ్వకుండా,కొత్తగా అమలు చేయాలని చెప్పటం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు.పెండిగ్ బిల్లులు విడుదల చేసి పెంచిన ధరలకు అనుగునంగా మెస్ చార్జీలు పెంచి,ప్రభుత్వమే టెండర్ విదానం ద్వారా కోడిగుడ్లను యూనిఫామ్,వంట పాత్రలు ప్రభుత్వం సరఫరా చేయాలని.డిమాండ్ చేశారు. గొగ్గలి భద్ర,కాలం వెంకటనర్సమ్మ,తాటి లక్ష్మి,గొంది ఈశ్వరి,బోండ్ల రమాదేవి,ఢిల్లి లక్ష్మిబాయి,తధితరులు పాల్గొన్నారు.

## లో ఓల్టేజ్ సమస్యను తీర్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

అశ్వాపురం,జులై11,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంట పెట్రోల్ బంక్ ప్రాంతంలోని ప్రజలు లో ఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గతనెల సర్పంచ్ మర్రి మల్లారెడ్డి విద్యుత్‌శాఖ డీఈ దృష్టికి తీసుకెళ్ళగా,స్పందించిన డీఈ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయగా,మంగళవారం విద్యుత్‌సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు.దీంతో లో ఓల్టేజ్ సమస్యతీరిన ఆ ప్రాంతవాసులు,సర్పంచ్ విద్యుత్‌శాఖ అధికారులకుకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,లైన్ ఇన్స్‌పెక్టర్ కోటేశ్వరరావు,జెఎల్‌ఎం సుబ్బారావు,సిబ్బంది పాల్గొన్నారు.

## బీజీ కొత్తూరులో ముమ్మరంగా పారిశుధ్యపనులు

అశ్వాపురం,జులై11,ప్రభాతవార్త.



మొండికుంట పంచాయతీలోని బీజీ కొత్తూరులో మంగళవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్య క్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కచ్చా డ్రైన్‌లు శుభ్ర పరచుట, మురుగునీరు నిల్వ వుండకుండా డ్రైనేజీలు బాగుచేయడం,పిచ్చి మొక్కలను తొలగించడం వంటి పనులను చేపట్టనున్నారు.వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన పడకుండా వుండేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు కొల్లు ఉప్పల్‌రెడ్డి,తెల్లం లక్ష్మిశాంత గ్రామస్తులు మారాసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆద్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న మెకానిక్ నాగవెల్లి అనంతచారి కుటుంబానికి మంగళవారం రూ. 18 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు గెద్దెడ రాము, పట్టణ అద్యక్షుడు కొండబత్తుల శంకర్ ఆద్వర్యంలో నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయంను అందించారు.

# మెడికల్ కాలేజీని సాధించినందుకు సీఎండీకి కృతజ్ఞతలు

కొత్తగూడెం, జూలై 11 - ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం ఏరియాలో మెడికల్ కాలేజీ సాధించినందుకు కృషి చేయడంతో పాటు మెడికల్ కాలేజీలో సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు 5 శాతం రిజర్వేషన్ కలినపంచినందుకు సంస్థ సీఎండీ శ్రీధర్‌కి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్ అభినందనలు తెలిపారు. మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. మెడికల్ కాలేజీలో అర్హత కలిగిన ఉద్యోగుల, కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదు శాతం రిజర్వేషన్‌లో భాగంగా ప్రతీ ఏడాది కార్మికుల పిల్లలకు ఏడుగురికి డాక్టర్ విద్య అవకాశం కలుగుతుందని తెలిపారు.

# తొర్రూరు వార్త

## సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలి

తొర్రూరు,జులై 11,ప్రభాతవార్త



తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి అనంతరం సూపరింటెండెంట్ రంజిత్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ హాస్టల్లకు సొంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అద్దె భవనాలు శిథిలావస్థకు చేరడం వలన పెచ్చులు ఊడి పడుతున్నాయి అని అన్నారు.కావున మంత్రి ఉన్న నియోకవర్గంలో విద్యారంగ పరిస్థితి కుంటుపడిందని విమర్శించారు.అలాగే ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తక్షణమే మంత్రి చొరవ తీసుకొని సొంత భవనాలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఈదురు అజిత్,యండి అమీర్,మండల నాయకులు శ్రీకాంత్,మహేష్,నరేష్,ప్రిన్స్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ప్రతిరోజు మంచినీరు అందించాలి

తొర్రూరు,జులై 11,ప్రభాతవార్త,

తొర్రూరు మున్సిపాలిటీలో ప్రతిరోజు మంచినీరు(పంపు నీరు) అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అధికారులను కోరారు.మంగళవారం రాజీవ్‌నగర్ లో పది రోజులుగా మంచినీరు రాకపోవడంతో మహిళలు బిందెలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి చెంది డివిజన్ కేంద్రం అయినప్పటికి పట్టణంలో మంచి నీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతుందని విమర్శించారు.మిషన్ భగీరథ నీళ్ళను నమ్ముకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు.దుబ్బతండ దగ్గర మిషన్ భగీరథ పైపులైన్ చెడిపోతే మున్సిపాలిటీలో నీళ్ళు రాకుండా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు..గతంలో మంత్రి దయాకర్‌రావు ప్రతిరోజు మున్సిపాలిటీకి మంచినీరు అందిస్తామని ఇచ్చిన హామి,హామీగానే మిగిలిందని తప్ప అమలు కాలేదని విమర్శించారు.ఇప్పటికైన అధికారులు,ప్రజాప్రతినిధులు స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శ్రద్ధ తీసుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు మంచినీరు అందించాలని అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేష్,రవి,మమత,ఎల్లమ్మ,శ్రీదేవి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో గ్రామపంచాయతి కార్మికుల ర్యాలీ

### అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత





**గూడూరు, జూలై 11, ప్రభాతవార్త**

మండలానికి చెందిన గ్రామపంచాయతి ఉద్యోగులు, కార్మికులు తమ సమ్మెలో భాగంగా మంగళవారం గూడూరులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు బత్తుల వెంకటయ్య, మొహినొద్దీన్‌లు మాట్లాడుతూ గ్రామపంచాయతి ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్న డిమాండ్‌తో జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గూడూరులో మంగళవారం నాటికి ఆరవ రోజుకు చేరుకుందన్నారు. న్యాయమైన తమ డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందిచి పరిష్కరించాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయం సమీపంలో రోడ్డుపై ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం నుండి బస్టాండ్ వరకు డప్పు చప్పుళ్లతో ఈ ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు జెఏసి నాయకులు, పంచాయతి ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## సంకల్ప రథయాత్రకు తరలిరండి




**గూడూరు, జూలై 11, ప్రభాతవార్త**

ఈనెల 20న మహబూబాబాద్‌లో జరిగే పాత పెన్షన్ సాధన రథయాత్ర సంకల్ప సభకు మండలం నుండి ఉపాధ్యాయులు, ఉదో ్యగులు పెద్దెత్తున తరలిరావాలని టిఎస్‌సిపిఎస్‌ఇయు మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ కోరారు. సంకల్ప రథయా త్ర వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించిన సందర్బంగా స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా నుండి ప్రారంభమవుతున్న ఈ రథయాత్ర 20న మహబూబాబాద్‌కు చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పొడెం కాంతారావు, యూనియన్ నాయకులు గజ్జి మల్లేష్, కొండమ్మ, సైనాబి, సంధ్యారాణి, అనిల్‌కుమార్, మహబూబలి, నర్స య్య, సదాశివుడు, నిర్మల, సులోచన, కళా ్యణి, శ్రీనివాస్, హరిశంకర్, శరత్‌బాబు, సనిత, యాకలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి



**కేసముద్రం, జూలై 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని, ప్రైవేటు పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం ఎమా ర్యోలో కోఆర్డినేటర్‌కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపట్టి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు ప్రారంభమై నెలరోజులవుతున్నా ఇంకా కొన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందించలేద న్నారు. మండలంలో రెగ్యులర్ ఎమ్యీఒను నియమించాలని డిమాండ్ చేసారు. నిరంతర పర్యవేక్షణ లేక పాఠశాలల నిర్వహణ తీరు కుంటుపడిపోతున్నదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలన్నారు. పుస్తకాలను విక్రయించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమారపు సదీప్, కొమ్ము గణేష్, చింటు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారు

**గూడూరు, జూలై 11, ప్రభాతవార్త**

అమెరికాలో జరిగిన ఎన్ఆర్ఐల సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉచిత విద్యుత్ విశయంలో మాట్లాడిన అంశాలను బిఆర్ఎస్ వక్రీకరిస్తూ దుష్ప్రచారానికి పాల్పడుతున్నదని కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. ఉచిత విద్యుత్‌కు కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉందని, పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే దానిని ఖచ్చితంగా అమలు చేస్తు ందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు ఉచిత విద్యుత్ అందించిన విశయం బిఆర్ఎస్ గుర్తించాలని, రాష్ట్రంలో ప్రతిరోజు 8 గంటల విద్యుత్ సరిపోతుందని అన్న రేవంత్‌రెడ్డి మాటలను వేరేలా వక్రీకరించారని అన్నారు. రైతులకు తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

**బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి..**

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో బిజెపికి చెందిన ఇద్దరు కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నుండి పార్టీలో చేరుతున్న భూక్య అభిరాం, మహేష్‌లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఆశ్రమపాఠశాల బాలికలకు హోమియో కిట్స్

**గూడూరు, జూలై 11, ప్రభాతవార్త**

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన 116 మంది బాలికలకు హోమియో మెడిసిన్ కిట్లు అందజేసినట్లు స్థానిక ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ వైద్యాధికారిణి రజిత తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి 40 మంది బాలికలకు వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేసినట్లు తెలిపారు. వ్యక్తిగత పారిశుద్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ మౌన దీక్షను విజయవంతం చేయాలి

**కేసముద్రం, జూలై 11, ప్రభాతవార్త**



ఈనెల 12న కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఓబిసి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మౌనదీక్షను విజయవంతం చేయాలని ఓబిసి విభాగం జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ కోరారు. ఉమ్మడి ఎపి మాజీ పిసిసి అధ ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు విహెచ్ హనుమంతరావు 12న జిల్లా కేంద్రంలో జరిగే బిసిల ఆత్మీయ సమావేశానికి హాజరవుతున్నారని, సమే ్మళన ముగింపు అనంతరం భోజన విరామం తర్వాత ఆయన కేసముద్రంలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష నిర్వహిస్తారని, ఈ కార్యక్రమంలో బిసి విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున పాల్గొనాలని వీరన్నయాదవ్ కోరారు.

## పరకాలకు ఎంపి ఎవరు?

**నిధులు ఇచ్చింది - వచ్చింది లేదు!**

**నాలుగేళ్ళయినా కనిపించడా?**

(పరకాల-ప్రభాతవార్త)

పరకాల నియోజకవర్గానికి మెంబర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యుడెవరో నియోజకవర్గ పరిధిలోని సామాన్యులకు తెలియదట.నాలుగు ఏండ్లయినా ఆయన కనిపించిన సందర్భాలు లేవని ఈ ప్రాంతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఆయన నియోజకవర్గ అభివృద్ధికి వచ్చే నిధులను పరకాల ప్రాంతానికి కేటాయిస్తే ఆయన ఎవరో అని తెలిసేదని ప్రజలు పేర్కొనడం గమనార్హం.చుట్టపుచూపుగా ఆయిన పరకాల ప్రాంతానికి వచ్చిన సందర్భాలు లేవని అనడం గమనార్హం.తెలుగు దేశం పార్టీ హయాంలో ఎంపి అంటే ఎవరో తెలిసేదని వివిధ గ్రామాలు చెబుతున్నారు.ఆయన గ్రామీణ అభివృద్ధి కోసం తన కోట కింద వచ్చే నిధులను వెచ్చించే వాడని అంటున్నారు.కనీసం నెలలో రెండు సార్లయినా వచ్చే వాడని చాడా సురేష్ రెడ్డిని గుర్తుచేసుకుంటున్నారు.ప్రస్తుతం ఎంపిగా కొనసాగుతున్న పసునూటి దయాకర్ ఎవరో ఈ ప్రాంత ప్రజలకు ఇప్పటికి తెలియక పట్ల ఉనికిని ప్రతిష్టాపిస్తోంది.అప్పుడప్పుడు ఇక్కడ వేసిన శిలాఫలకాల పైనే ఆయన పేరు చూశామని కొందరు పేర్కొనడం గమనార్హం.ఎంపి నిధులతో పరకాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినట్లు ధాఖలాలు లేవని ప్రతిపక్ష నేతలు కొందరు ఆరోపిస్తున్నారు.పదవిని అధిష్టించడం తప్ప ఆ పదవికి తగ్గ అలంకారం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.పరకాల నియోజకవర్గానికి ఎంపిలుగా కొనసాగిన చాడా సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ పదవిని అధిష్టించిన రాజయ్యలు పరకాల నియోజకవర్గాన్ని సందర్శించి ప్రజా సమస్యలకు పాటు పడిన వారేనని పరకాల సెగ్మెంట్ ప్రజలు అంటున్నారు.పదవీకాలం ముగిసిపోయే సమయం ఆసన్నం అవుతున్నా ఎంపి ఇక్కడ కనిపించే అవకాశం కూడా లేకుండా పోయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన పోడు రైతులందరికీ హక్కుపత్రాలివ్వాలి

**కేసముద్రం, జూలై 11, ప్రభాతవార్త**



మండలంలో పోడు భూములు సాగుచేస్తూ అర్హులైన రైతులందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం కేసముద్రం తహసిల్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న అర్హులైన పేదలందరికీ హక్కుపత్రాలివ్వాలని, బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు రైతుబంధు, రైతు బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆర్ఐకి వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చాగంటి కిషన్, సావిత్ర, సోమారపు ఎల్లయ్య, యాకయ్య, జయరాజ్ పాల్గొన్నారు.

## వేతన కార్యదర్శి కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, జులై 11, ప్రభాతవార్త**



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ముల్క రాజయ్య వేతన కార్యదర్శి మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. మృతుని ప్రార్థీవ దేహానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా డిసిసిబి డైరెక్టర్ చెట్టుపెల్లి మురళీధర్, నోడల్ ఆఫీసర్ నాగ నారాయణ, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, మమత రాజు, ఏవో దయాకర్, ఎంపిటిసి మమత మోహన్, ధర్మారెడ్డి, జంగ రాజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూరారెడ్డి, సాంబయ్య, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఓంకార్, రాజు, ప్రభాకర్, సంజీవరావులు ఉన్నారు.

# ఈ కార్యాలయం పేరుకేనా..!?

## బోర్డు పెట్టారు..మూసి ఉంచుతున్నారు

## ఆర్అండ్‌బి కార్యాలయ పరిస్థితి




**గూడూరు, జూలై 11, ప్రభాతవార్త**

గూడూరులో ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయం పేరుకేనా..అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కూడా రోజుల తరబడిగా తాళం వేసి ఉంటున్న తీరు పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పాత తాలూకా కేంద్రంగా ఉన్న గూడూరును రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత సబ్ డివిజన్ కేంద్రంగా చేస్తూ పలు శాఖలకు చెందిన సబ్‌డివిజన్ కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఆర్అండ్‌బి శాఖకు సంబంధించి కూడా ఇక్కడ సబ్‌డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు నాలుగు మాసాల క్రితమే చర్యలకు శ్రీకారం చుట్టారు. గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, గంగారం మండలాల పరిధితో ఈ సబ్‌డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆ శాఖ అధికారులు కార్యాలయ ఏర్పాటుకు కూడా అప్పటినుండే ప్రయతా ్నలు ప్రారంభించారు. ప్రైవేటు భవనాలు అద్దెకు అనుకూలంగా లేవని గుర్తించి అంగడి స్థలంలో ఉన్న ఐకెపి భవనాన్ని ఇందుకు ఉపయోగించుకునేందుకు అనుమతి తీసుకొని కార్యాలయాన్ని అందులో ఏర్పాటు చేసారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ బోర్డును ఏర్పాటు చేసి ప్రారంభించారు. అయితే కార్యాలయ నిర్వహణకు భవనంలోని గదులు అనుకూలంగా లేకపోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఆ పనుల భాధ్యత చేపట్టిన తీగలవేణికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మరమ ్మతులు పూర్తి చేసి, టాయిలెట్ నిర్మించి 15 రోజుల క్రితమే అప్పగించినట్లు తెలిసింది.



అయితే కార్యాలయాన్ని తెరిచి ఉంచకుండా తాళం వేసి ఉంచుతున్నారు. ఒక డిఇ, ఇద్దరు ఎఇలు, కార్యాలయ సిబ్బంది ఉండే ఈ కార్యాలయాన్ని ప్రారంభించి కూడా దానిని తెరవకుండా ఉంచడం ఏమిటంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన విశయం తమకు కూడా తెలియదని స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించడం గమనార్హం! అయితే కార్యాలయాన్ని ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బందిని కేటాయించలేదని, అధికారి కూడా ఇంచార్జ్ మాత్రమే ఉన్నారని కార్యాలయానికి చెందిన ఓ అధికారి చెప్పడం కూడా ఇక్కడ గమనార్హం. మరోవైపు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి ్స ఉందని కూడా చెపుతున్నారు. ఏదిఏమైనా ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న గూడూరు కేంద్రంగా ఆర్అండ్‌బి శాఖ సబ్‌డివిజన్ కార్యాలయం ఏర్పాటు ముదావహమే అయినప్పటికీ కార్యాలయం కొరకు గదులు సిద్ధం చేసి కార్యాలయ బోర్డు కూడా పెట్టి దానిని ఉపయోగింలోకి తీసుకురావడంలో చేస్తున్న జాప్యం విమర్శలకు దారి తీస్తున్నది. అధికారులు ఇప్పటికైనా కార్యాలయ నిర్వహణను కొనసాగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వల్మిడి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**పాలకుర్తి, జూలై 11 ప్రభాతవార్త :**

వల్మిడి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వల్మిడి రామాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వల్మిడి ఆలయ అభివృద్ధి పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంట వెంటనే పూర్తిచేయాలని అన్నారు. కొండపై ఉన్న శ్రీ అండాళ్ అమ్మవారి గుడి, కోనేరు వద్ద భక్తుల సౌకర్యార్థం మెట్ల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, కొండపై ప్లాంటేషన్ వేప, మేడి, అల్లనేరేడు, ఉసిరి తదితర మొక్కలను నాటాలని సూచించారు. కొండ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ పనులు, స్నానాల ఘట్టాలు ప్లాంటేషన్, విద్యుత్, రోడ్లు మిషన్ భగీరథ తదితర పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం మండలకేంద్రంలో కోరమండల్ ఎరువుల దుకాణంను తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సరఫరా చేయాలన్నారు. ఎరువుల స్టాకులు తనిఖీ చేశారు. అదేవిధంగా మండలకేంద్రంలోని చెరువులో జరుగుతున్న పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# కుటుంబ నియంత్రణ పాటించాలి



**భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త**

చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని, ఆ ఇల్లు ఆనందాల నిలయమని, ప్రతి ఒక్కరు కుటుంబ నియంత్రణ పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ దనసరి శ్రీరాం అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రగతి భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అద్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాం మాట్లాడుతూ మనం ఇద్దరం, మనకు ఇద్దరే అనే నినాదంతో ఉండాలని, ఈవిషయంలో ప్రజలకు మరింత అవగాహన పెంచాలని సూచించారు. ఇద్దరు బిడ్డలు ఉన్న దంపతులు తప్పకుండా శాశ్వత పద్దతులైన అడవారు ట్యూబెక్టమి, మగవారు వ్యాసెక్టమి ఆపరేషన్ చేయించుకోవాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్స్ స్వప్న, సూపర్‌వైజర్ దయామని, సాయిసుద, లలిత, ఆశలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కోమురయ్య, పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, పిఓ డాక్టర్ ఉమాదేవి, డిపిహెచ్ఎన్ఓ వెంకటమ్మ, డివై డెమె శ్రీదేవి పాల్గొన్నారు.

# కేయూ రసాయనశ్త్రాస విభాగ పరిశోధకుడు ధర్మేందర్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**

కేయూ రసాయనశాస్త్ర విభాగ పరిశోధకుడు ధర్మేందర్ పల్లెర్లకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ధర్మేందర్ స్టడీ ఆప్ కంట్రోల్ డ్రగ్ డెలివరి త్రు పోలిమేరిక్ మాట్రిసెస్స్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.జ్యోతి పర్యవేక్షణలో పూర్తిచేశారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ధర్మేందర్ పల్లెర్లను అభినందించారు.



# జాకారం మినీ గురుకులం తనిఖీ చేసిన పీఓ

## మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

## డార్మిటరీ, తరగతి గదుల్లో ఫ్యాన్లు పెట్టాలి



**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జాకారం మినీ గురుకులంను ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్రాగునీటి వనరుల లభ్యతపై హెడ్ మాస్టర్‌తో ఆరా తీయగా, త్రాగునీటి అవసరాల కోసం ఆర్ఓ వాటర్ ప్లాంట్ అందుబాటులో ఉందని, బోర్ వెల్ నీటిని సాధారణ అవసరాలకు ఉపయోగిస్తున్నామని హెచ్.ఎం తెలిపారు. తనిఖీ సమయంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తూ, విద్యారులతో సంభాషించి, ఆహార రుచిపై తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన వార్డెన్ కు సూచించారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించి, విద్యార్థుల రోజువారీ కార్యకలాపాలు, షెడ్యూల్ ప్రకారం ప్రారంభమయ్యే సిలబస్, విద్యార్థుల రిపోర్టింగ్ స్థితి తదితర అంశాలను పరిశీలించారు. స్టోర్ రూం ను పరిశీలించి గుడ్లు, కూరగాయల పరిమాణం కొనుగోలు అందించడంపై హెడ్ మాస్టర్ మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌తో విచారించి, విద్యార్థులకు తాజా వస్తువులను అందించడానికి రెండు రోజులకు ఒకసారి గుడ ్లు మరియు కూరగాయలు వస్తువులను కొనుగోలు చేయాలని ఆదేశించారు. డార్మటరీలు, తరగతి గదులు, స్టోర్ రూంలకు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని హెడ్ మాస్టర్ ప్రాజెక్టు ఆఫీసర్‌ను అభ్యర్థించారు. దీనితో ఆయన స్పందించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ కు ఫోన్ ఆదేశించారు.

# ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు రైతుబంధు అందాలి



**మహబూబాబాద్, జూలై11, ప్రభాతవార్త**

జిల్లాలోని ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతుబంధు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ.. పోడురైతులు సుమారు 20వేల మందికి పైగా రైతుబంధుకు అర్హత పొందినట్లు తెలిపారు. మొత్తంగా గతంలో రైతుబంధు పొందిన రైతులతోకలపి 2.13లక్షల మంది రైతుబంధుకు అర్హత పొందారన్నారు. అటవీహక్కు పత్రాలుపొందిన 20వేల మంది రైతులు రైతుభీమాకు అర్హులని తెలిపారు. రైతుబంధు రాని రైతుల వివరాలు వెంటనే సేకరించి వారికి రైతుబంధు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డేవిడ్, సహాయ కలెక్టర్ పింకేష్‌కుమార్, వ్యవసాయశాఖ అధికారి ఛత్రునాయక్, ట్రైబల్‌వెల్ఫేర్ ఉపసంచాలకులు ఎర్రయ్య, లక్ష్మీనారాయణ, శోభాన్‌బాబు, నరేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ రసాయనశాస్త్ర విభాగ పరిశోధకుడు జేకె. ప్రశాంత్‌కుమార్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**



కేయూ రసాయనశాస్త్ర విభాగ పరిశోధకుడు జేకె.ప్రశాంత్ కుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ జేకె.ప్రశాంత్‌కుమార్ సింథసిస్, క్యారక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ సాలిడ్ ఆసిడ్ క్యాటలిస్ట్స్ ఫర్ ఆర్గానిక్ రియాక్షన్స్ అనే అంశంపై విభాగ గైడ్, హైదరాబాద్ ఐఐసీటీ ఆచారుయలు, ఆచార్య బి.మహిపాల్‌రెడ్డి పర్యవేక్షణలో పూర్తిచేశారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు జేకె.ప్రశాంత్ కుమార్‌ను అభినందించారు.